# ప్రజల ధన, మాన ప్రాణాల రక్షణే ధ్యేయం



## డయల్ 100 సేవలు

**ఖమ్మం, సూర్య బ్యూరో :** సమాజంలో పెరిగిపోయిన నేర ప్రవృత్తి నేపథ్యంలో ప్రజల ధన, మాన ప్రాణాల రక్షణే ధ్యేయంగా ఏర్పాటు అయిన డయల్ 100 కు నవంబర్ 2024 నెలలో 3,431 కాల్స్ వచ్చాయని వీటిపై 67 ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు చేశామని వీటిలో దొంగతనాలు-10, సాధారణ ఘాతలు-19, యాక్సిడెంట్లు-11, అనుమానాస్పద మరణాలు-2, ఇతర కేసులు-25 అని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఒక ప్రకటనలో తెలిపారు. కొంతమంది వ్యక్తులు డయల్-100 పై అవగాహన లేకపోవడం వలన ఫేక్ కాల్స్ చేస్తున్నారని అలా చేయవద్దని అత్యవసర పరిస్థితులలో మాత్రమే డయల్-100 కు ఫోన్ చేసి పోలీస్ వారి సహాయం అన్ని వేళల్లో 24*7 పొందవచ్చునని తెలిపారు.


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి...




మంగళవారం 3, డిసెంబర్ 2024 | 8 పేజీలు




# ఆయిల్‌ఫామ్ సాగుతో అత్యధిక లాభాలు

- ఆయిల్ ఫామ్ సాగయ్యేలా ప్రోత్సహించాలనేదే ప్రభుత్వ ఉద్దేశం
- ఏడాదికో లక్ష ఎకరాలు పైగా సాగు చేయించాలనేదే లక్ష్యం
- ప్రస్తుత ధర టన్ను రూ.20413
- కేంద్రాన్ని ఎంజీపి అడుగుతున్నాం
- ఏడాదికి లక్ష ఎకరాలకు పైగా సాగు చేయించాలనేది లక్ష్యం
- రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం, సూర్య బ్యూరో డిశెంబర్ 2 :-** ఆయిల్‌ఫామ్ సాగు వల్ల అత్యధిక లాభాలు ఆర్జించవచ్చని, రాష్ట్ర వ్యాప్తంగా ఈ పంటను సాగు చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని రాష్ట్ర వ్యవసాయు శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం బల్లేపల్లిలోని మానుకొండ రాధాకిషోర్‌కు చెందిన ఆయిల్‌ఫామ్‌తో తోటలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడారు. గత సంవత్సరం ఇదే సమయంలో ఆయిల్‌ఫామ్ టన్ను ధర 13075 రూపాయులు ఉందన్నారు. ఏడాది తిరిగే సరికి 20 వేలకు పైగా ధర పలకాలని కోరుకున్నానని, అందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని తెలిపారు. గతంలో ఒక సారి మాత్రమే టన్న ధర 23 వేల వరకు పెరిగిందన్నారు. అప్పటి పరిస్థితుల వల్ల ధర పెంచారని, ఇది కూడా రెండు నెలల పాటే ధర ఉందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఏటా లక్ష ఎకరాలకు పైగా అయిల్ ఫామ్ సాగయ్యేలా ప్రోత్సహించాలనేది ప్రభుత్వ ఉద్ధేశమన్నారు. ఈ మేరకు ఇతర జిల్లాల్లో సాగు పెరిగేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పంట తక్కువ నీటితో సాగవుతుందని, పెట్టుబడి తక్కువవుతుందని, లాభాలు అధికంగా ఉంటాయని,కోతుల బెడద,దొంగల బెడద వుండదని ఈ సాగు అన్ని విధాల శ్రేయస్కర వ్యవసాయమని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

2వ పేజీలో...

# టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌ని తనిఖీ చేసిన డిఎస్పి అబ్దుల్ రెహమాన్





**కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) -** పోలీస్ స్టేషన్‌ని ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ పోలీస్‌స్టేషన్‌కి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ బాధితులకి తగు న్యాయం జరిగే విధంగా చట్ట ప్రకారంగా వ్యవహరించమని కొత్తగూడెం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి అబ్దుల్ రెహమాన్ సిబ్బందికి సూచించారు. సోమవారం కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ని తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ యొక్క రికార్డ్స్, ఇన్వెస్టిగేషన్ కేసుల యొక్క పురోగతిని సమీక్షించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ సిబ్బంది యొక్క పనితీరు ని పరీక్షించారు. పోలీస్ స్టేషన్ యొక్క పరిసరాలను పరిశీలించిచారు. అదేవిధంగా ఇన్వెస్టిగేషన్లో టెక్నాలజీని వాడుతూ నేరస్తులకు శిక్ష పడే విధంగా పూర్తిచేయాలని తగు సూచనలు చేశారు.

2వ పేజీలో...



# పదిరోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు...

- టేకులపల్లిలో 15.38కోట్ల వ్యయంతో బీటీ రోడ్ల శంకుస్థాపనలు
- మండలంలోని పలు సమస్యలపై మంత్రికి వినతులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2లో



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్రంలో ఇల్లులేని నిరుపేద ప్రజలకు రానున్న పదిరోజుల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. టేకులపల్లి మండలంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సింగ్యాతండా, కుంటల్ల, ఎర్రయిగూడెం, ఒడ్డుగూడెం, సంపత్నగర్. గ్రామాల్లో సోమవారం రూ 15.38కోట్ల వ్యయంతో బీటీ రోడ్లను నిర్మాణాలు చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. సింగ్యాతండా నుంచి గొల్లగూడెం 2.2 కిలో మీటర్లు రహదారి, ఎర్రాయిగూడెం నుంచి చింతలకట్ట గ్రామం, దాసుతండా నుంచి ఎర్రబోడు 3.8 కీలో మీటర్లు, రహదారి పనులకు, ఒడ్డుగూడెం నుంచి పెద్ద చర్లపల్లి గ్రామం వరకు, గంగారం నుంచి ఉలవచెలక గ్రామం వరకు నిర్మించనున్న బీటి రోడ్ల శంకుస్థాపనులు చేశారు.

సూర్య
మంగళవారం 3, డిసెంబర్ 2024

# పదిరోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు...





మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ శంకుస్థాపన చేసి రోడ్లు త్వరగా పూర్తిచేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. రానున్న పదిరోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం చేపడుతామని అన్నారు. అర్హులైన పేదవారందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. మొదటి విడత స్థలం ఉండి, ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక స్తోమత లేని పేదవారందరికి రూ 5 లక్షలు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఆరు గ్యారెంటీల్లో సంక్రాంతి వరకు రైతు భరోసాను ప్రభుత్వం అదించనున్నదని తెలిపారు. టేకులపల్లి మండలంలోని పెట్రాం చెలక గ్రామస్తులు వద్ద ఆగి మాట్లాడారు. టేకులపల్లి నుంచి పెట్రాంచెలక రహదారి నూతనంగా నిర్మించాలని, దుమ్ముధూళితో ఇబ్బందులు పడుతున్నామని మంత్రికి కోరారు. సమస్య పరిష్కరానికి కృషి చేస్తామని మంత్రి తెలిపారు. టేకులపల్లి మండలంలోని గంగారం ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, వసతి గృహంలో వంటాశాల, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని హెచ్ఎంను ఆదేశించారు. పాఠశాలలో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు బెడ్లు, సౌకర్యాలను పరిశీలించాని అధికారులను ఆదేశించారు. మండలంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు వద్ద నుంచి దరఖాస్తులను తీసుకోని సంభదిత అధికారులను పరిష్కారించాలని ఆదేశించారు. పెగళ్ళపాడు గ్రామ పంచాయతిలో నూతనంగా నిర్మించిన బిడ్జిను ప్రారంభోత్సవం చేశారు. పెగళ్ళపాడు గ్రామపంచాతీలోని అంగాన్వాడీ పాఠశాలను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తనిఖీ చేసి వసతులను అడిగి తెసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆర్ అండ్ బీ ఈఈ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యశాఖఅధికారి భాస్కర్, మిషిన్ భగీరథ ఈఈ తిరుమలేష్, నళిని, మహిళ సంక్షేమ శాఖ అధికారి లెనిన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, భూక్య దళ్ సింగ్ నాయక్, ఇల్లందు మున్సిపాల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు భూర్య దే వానాయక్, ఏలురి కోటేశ్వరరావు, ఇస్లావత్ రెడ్యానాయక్. పాల్గొన్నారు.

# ఇల్లెందును రెవిన్యూ డివిజన్ గా కొమరారం, బోడు గ్రామాలను మండలాలుగా గుర్తించాలి

## మంత్రి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించిన న్యూ డెమోక్రసీ నేత మధు



**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)** – ఇల్లందు మండలాన్ని రెవెన్యూ డివిజన్ గాను, బోడు, కొమరారం గ్రామాలను మండలాలుగా ప్రకటించాలని సోమవారం టేకులపల్లి మండలం లో బీటీ రోడ్ల శంకుస్థాపనలకు హాజరైన రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు వినతిపత్రం సమర్పించారు. ఇల్లందులో రెవెన్యూ డివిజన్ లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, అదేవిధంగా కొమరారం, బోడు గ్రామాలు ఇల్లందుకు దూరంగా ఉండటంతో రైతులు ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. గతంలో రెవెన్యూ డివిజన్, మండలాల కోసం అనేక పోరాటాలు నిర్వహించిన ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే ఇల్లందును రెవెన్యూ డివిజన్‌గాను, బోడు, కొమరారం గ్రామాలను మండలాలుగాను ఏర్పాటు చేయాలని వారు ఈ కార్యక్రమంలో పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణిలు ఉన్నారు.

# టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌ని తనిఖీ చేసిన డిఎస్పి అబ్దుల్ రెహమాన్

మొదటి పేజీ తరువాయి

అదేవిధంగా సిబ్బంది పరేడ్, వారి యొక్క కిట్ ఇన్స్పెక్షన్ కూడా చేయడం జరిగింది. అదేవిధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు, నేరాల నియంత్రణ, పోలీస్ పెట్రోలింగ్, డయల్ 100 రెస్పాన్స్, మహిళలపై జరిగే నేరాల నియంత్రణ, రోడ్డు యాక్సిడెంట్స్ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకునుటకు, గంజాయి నియంత్రణ గురించి ప్రత్యేకమైన శ్రద్ధ చూపమని ఎస్.హెచ్.ఓకి సూచించారు.



# శీతాకాలం విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి..





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)** – శీతాకాలం విద్యార్థులు ఆరోగ్య సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత శుభ్రత ముఖ్యమని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు కె ప్రియాంక సూచించారు. సోమవారం ఎర్రగుంట పీహెచ్సీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి దగ్గు జలుబు, జ్వరంతో ఉన్న విద్యార్థులను పరీక్షించి ఔషధాలను అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించాలని, విద్యార్థులు శీతాకాలం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్, జిల్లా జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ అన్నామణి, పాఠశాల ఇంచార్జ్ ఎస్ఓ విజయలక్ష్మి, వైద్య సిబ్బంది ఆశలు తదితరులు ఉన్నారు.

# మహిళలు, బాలికలపై పెరుగుతున్న హింసను అరికట్టాలి





## మహిళలకు పని ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పించాలి

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.జె.రమేష్

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్)** – మహిళలు, బాలికలపై పెరుగుతున్న హింసను అరికట్టాలని, పని ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.జె.రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి ఏవోకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళ జీ.పద్మ అధ్యక్షతన జరిగిన సభలో ఎజె.రమేష్ మాట్లాడుతూ దేశంలో మహిళలు పిల్లలపై పెరుగుతున్న హింసను వివక్షను చూసి భారతదేశంలోనే పురుషులు మహిళలతో సహా యావత్ కార్మిక వర్గం భయందోళన చెందుతున్నారని మహిళలపై అన్ని రకాల వివక్ష హింసను అంతం చేయడానికి పని ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజధాని కలకత్తా నగరంలో ఆర్జీ ప్రభుత్వ వైద్య కళాశాలలో ట్రైనీ డాక్టర్‌పై ఇటీవల జరిగిన దారుణమైన అత్యాచారం, హత్య ఘటనలు మహారాష్ట్రలోని బాద్లాపూర్ తానేలో నాలుగేళ్ల చిన్నారులపై అత్యాచారం యూపీలో అత్యాచారం, హత్య అస్సాంలో అమ్మాయిపై సాముహ అత్యాచారం ఉత్తరాఖండ్ లోనే డెహ్రాడూన్ లో బస్సులో జరిగిన మరొక ఘటన కొద్ది రోజుల వ్యవధిలోనే జరిగిన ఈ సంఘటనలు చూసి దేశంలోనే మహిళలు భయం దోనులకు చెందు తున్న దేశ ప్రధానిమోడీ ఏమాత్రం నోరు మెదపకపోవడం దుర్మార్గం అని విమర్శించారు. పైగా కామాంధులకు సపోర్ట్ చేస్తు సత్ ప్రవర్తన కలిగిన వాళ్ళని జైల్లో పెట్టిన వారిని విడిపించటం అంటే పాలకవర్గ పార్టీలు అగ్రవర్ణ సంపన్నులైన నేరస్తులకు బహిరంగంగానే మద్దతిస్తున్నారని అర్థం అవుతుందన్నారు. జాతీయంగా ప్రశంసలు పొందిన రెజ్లర్లు లైంగికహింసకు వ్యతిరేకంగా నెలల తరబడి వీధిలో పోరాడిన నేటి వరకు న్యాయం జరగలేదన్నారు. మోడీ హయాంలో మహిళలకు రక్షణ లేదన్నారు. ఆర్‌జీఆర్ కేసులో బాధితురాలికి న్యాయం కోసం నిష్పక్షమైన సమర్ధవంతమైన విచారణ జరపాలని, నేరానికి పాల్పడిన దానిలో పరోక్ష భాగస్వాముల వారందరికీ కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. లైంగిక హింస నుండి బయటపడిన వారికి మానసిక ఆరోగ్యం కోసం సరైన జాగ్రత్తలతో పునరావాసం కోసం ప్రత్యేక నిబంధనలు ఏర్పాటు చేయాలని అన్ని కార్యాలయాల్లో తప్పనిసరిగా భద్రతను కల్పించాలి మహిళలకు ప్రత్యేక టాయిలెట్లు, విశ్రాంతి గదులు నిర్మించాలని, సురక్షితమైన తాగునీరు బహిరంగ ప్రదేశాల్లో రాత్రి వేళల్లో లైటింగ్ రక్షణ కల్పించడం వంటి నిబంధనలతో సహా జస్టిస్ వర్మ కమిటీ సిఫారసులను అమలు చేయాలని, రాత్రిపూట సురక్షితమైన రవాణాను కల్పించాలని, వైద్యులు నర్సులు పారామెడికల్ సిబ్బంది ఆశా వర్కర్లు, పెసిలిటర్లతో సహా ఆరోగ్య సిబ్బంది పద్ధతులను నిర్ధారించడానికి ప్రత్యేక చట్టం చేయాలని, మహిళలపై సైబర్ నేరాలకు వ్యతిరేకంగా ప్రత్యేక చట్టం తీసుకురావాలని తక్షణమే ఈ డిమాండ్స్ ను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్, పిట్టల అర్జున్, సిఐటియు జిల్లా నాయకులు భూక్య రమేష్, మధు, శ్రామిక మహిళా జిల్లా నాయకులు వెంకటమ్మ, నజ్మా, మరియా, అనసూయ, రమణ, స్వరూప, నిరోషా, అలివేలు, ఫాతిమా, కుమారి, లక్ష్మి, జ్యోతి, యశోద, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు

## మున్సిపల్ కమీషనర్ శేషాంజన్‌స్వామి

**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)** – రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమీషనర్ శేషాంజన్‌స్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పోస్టాఫీస్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ సెంటర్, సింగరేణి సూపర్‌బజార్, ఎంజిరోడ్, గణేష్ టెంపుల్ సెంటర్ మీదుగా ఓల్డ్ డిపో వరకు 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో పారిశుద్య సిబ్బంది మెడికల్ క్యాంపు నిర్వహణ జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా పబ్లిక్ హెల్త్ వర్కర్స్‌కు సన్మాన కార్యక్రమం, మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ భవన్ వరకు ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం అంబేద్కర్ భవన్‌లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులతో పాటు పలు వార్డుల నుండి ప్రజలు కూడా పాల్గొని ఆయన తన ప్రకటనలో కోరారు.

# సాధారణ కానుపులు ప్రోత్సహించడమే లక్ష్యం..

## జిల్లా మాత శిశు సంరక్షణ ప్రాజెక్టు అధికారి డాక్టర్ చైతన్య..

## పీహెచ్సీని సందర్శించి పలు రికార్డులను తనిఖీ



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)..** గర్భిణీలకు అవగాహన కల్పించి సాధారణ కాన్పులు ప్రోత్సహించడమే మన లక్ష్యం అని జిల్లా మాత శిశు సంరక్షణ ప్రాజెక్టు అధికారి డాక్టర్ చైతన్య అన్నారు. సోమవారం ఆయన మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు. వైద్యశాలలో ప్రతి మంగళవారం నిర్వహించి ఆరోగ్య మహిళ క్లినిక్, గురువారం అమ్మకోసం ప్రత్యేక కార్యక్రమాలపై ఆరా తీసి మండల ప్రజలుఈ కార్యక్రమాలనువినియోగించుకోవాలని కోరారు. ఆయన వెంట పి హెచ్ సి వైద్యురాలు డాక్టర్ కే ప్రియాంక, స్టాఫ్ నర్స్ సంధ్యారాణి, కవిత, హెల్త్ సూపర్వైజర్ ప్రకాష్ రావు, సిబ్బంది ప్రసాద్ రావు,ఉన్నారు.

# ఎమ్మెల్యే సతీమణిని పరామర్శించిన మంత్రి పొంగులేటి



**టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్) –** మండలంలోని కోయగూడెం గ్రామంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మిని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం పరామర్శించారు. ఆమె ఇటీవల అనారోగ్య సమస్యపై వైద్యం చేయించుకొని ఇంటికి చేరుకున్నారు. మండల పర్యటనకు వచ్చిన మంత్రి ఆరోగ్య క్షేమాలను అడిగితెలుసుకున్నారు.ఆయన వెంట జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, కోరం సురేందర్ తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయితీ నుండి పార్లమెంట్ వరకు రజకులకు రిజర్వేషన్ కల్పించాలి



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్న్యూస్) –** గ్రామపంచాయితీ నుండి పార్లమెంట్ వరకు రజకులకు 7% రిజర్వేషన్ కల్పించాలని ఆల్ ఇండియా రజక సంఘం ఉపాధ్యక్షులు యాదగిరి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన సమావేశంలో యాదగిరి మాట్లాడుతూ మండల పంచాయితీ, జిల్లా పంచాయితీ, మున్సిపల్ కార్పోరేషన్, శాసనమండలి, అసెంబ్లీ, పార్లమెంట్, రాజ్యసభ కమిటీలలో మార్కెట్ కమిటీలు, స్టేట్ కార్పోరేషన్ చైర్మన్, సెంట్రల్ కార్పోరేషన్ చైర్మన్లకు గాను రజకులకు 7% రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంఘం నాయకులు నేరళ్ళ రమేష్, కార్యదర్శి, ప్రెసిడెంట్, టౌన్ ప్రెసిడెంట్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన జీఎం కృష్ణయ్యను సన్మానించిన టీఆర్ఎస్ నాయకులు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ఏరియా నూతన జనరల్ మేనేజర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన వీసం కృష్ణయ్య ను స్థానిక టిఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ బొగ్గుకు పుట్టినిల్లు అయిన ఇల్లందు మనుగడకోసం కృషిచేయాలని, కొత్త ఓసి నీ మిగిలిన ఫార్మాలిటీస్ పూర్తి చేసి త్వరగా ప్రారంభించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్ , తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ రంగనాథ్, పదకొండవ వర్డ్ కౌన్సిలర్ జే కే శ్రీనివాస్, సీనియర్ నాయకులు సిల్వేరి సత్యనారాయణ, జబ్బార్, అబ్దుల్ నబీ, వసంతరావు పాల్గొన్నారు.

# బిల్డింగ్ కార్మికులు వెల్ఫేర్ బోర్డు కార్డులను తక్షణమే తీసుకోవాలి - అబ్దుల్ నబీ





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** బిల్డింగ్ కార్మికులు కూలీలు ఉపాధి పనులకు వెళ్లేవారు స్థానిక సుభాష్ నగర్ లో గల లేబర్ కార్యాలయం నుండి వెల్ఫేర్ బోర్డు కార్డులను తక్షణమే తీసుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి విజ్ఞప్తి చేశారు. సోమవారం సిఐటియు పిలుపు మేరకు స్థానిక పెట్రోల్ బంకు వద్ద గల బిల్డింగ్ అడ్డాపై బిల్డింగ్ వర్కర్స్ అండ్ అథర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. తాళ్లూరు కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో నబీ మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డు కార్డు రెన్యువల్ అయిపోయిన వారు వెంటనే రెన్యువల్ చేసుకోవాలని తద్వారా ప్రభుత్వం ఇచ్చేటువంటి సదుపాయాల్ని వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బిల్డింగ్ పనులు చేసే క్రమంలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని కార్డు లేని కారణంగా మృత్యువాత పడినవారికి ప్రభుత్వం నుండి కానీ ప్రైవేటు యాజ మాన్యం నుండి కానీ ఒక పైసా రాకపోగా మృతుడి కుటుంబం రోడ్డున పడుతుందని ఆయన తెలిపారు. కుటుంబం అనాధలుగా మిగిలిపోయే పరిస్థితి నెలకొంటుందన్నారు. బిల్డింగ్ వర్కింగ్ కార్మికులు వెల్ఫేర్ బోర్డు కార్డును తీసుకొని ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని వైద్య సదుపాయాన్ని ఆడపిల్లల పెళ్లిళ్లకు ప్రభుత్వ సహాయాన్ని పొందే విధంగా అందరూ వెల్ఫేర్ బోర్డు కార్డును తీసుకోవాలని ఆయన కోరారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఫోటో, యూనియన్ సభ్యత్వ రసీదు ను తీసుకెళ్లి ఆన్లైన్ చేయించాలని, అనంతరం లేబర్ కార్యాలయా నికి వెళ్లి నమోదు చేసుకొని వెల్ఫేర్ కార్డు ను పొందాలని ఆయన కోరారు.పెద్ద బిల్డింగ్ మేస్త్రీలు బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డు కార్డు లేని వారిని పనులకు తీసుకెళ్లద్దని ఒకవేళ అలాంటి వారిని తీసుకెళ్తే ఏదైనా ప్రమాదం జరిగితే దానికి వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈనెల డిసెంబర్ 20,21 తేదీలలో ఇల్లందులో సిపిఎం పార్టీ ఎనిమిదవ జిల్లా మహాసభలు జరగనున్నాయని ఈ మహాసభలలో అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కామ నాగరాజు, సత్యనారాయణ కోరి, సామ్య, ఎల్కపల్లి శ్రీనివాస్,పవన్, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంబో క్లస్టర్‌ను సందర్శించిన సైంటిస్ట్ డాక్టర్ శ్రీకాంత్ వాసుదేవ్



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని బెండలపాడు గ్రామ శివారులో ఏర్పాటు చేసిన బ్యాంబో క్లస్టర్ ను సోమవారం పూనే, మహారాష్ట్ర, ఇండస్ట్రీ ఫౌండేషన్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ శ్రీకాంత్ వాసుదేవ్, తన బృందంతో సందర్శించారు. ముందుగా బ్యాంబో క్లస్టర్ ఆవరణలో ఏర్పాటుచేసిన బ్యాంబో నర్సరీని బృందం సభ్యులు పరిశీలించారు. స్థానికంగా లభ్యమవుతున్న వెదురు రకాలు, వాటి ఉత్పత్తుల ఉపయోగాలు గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ వాసుదేవ్ మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచన మేరకు బ్యాంబో క్లస్టర్ ను సందర్శించడం జరిగిందన్నారు. నేడు పర్యాటక కేంద్రంగా తెలంగాణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అగ్రభాగాన నిలువ బోతుందన్నారు. పర్యాటక కేంద్రంలో వినియోగించే కాటేజీలు బల్లాలు, స్వాగతం ద్వారాలు అన్ని రకాల ఉత్పత్తులను ఈ బ్యాంబో క్లస్టర్ ద్వారా తయారు చేయటం కోసం ఈ బ్యాంబో క్లస్టర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికే కంపెనీకి కావాల్సిన అన్ని రకాల మిషనరీస్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఉత్పత్తుల ప్రారంభమైతే ఈ ప్రాంతంలో ఎంతోమంది గిరిజనులకు ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్, దిశా జిల్లా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, కలెక్టర్ సిసి గణేష్, క్లస్టర్ చైర్మన్ వీసం నాగభూషణం, వైస్ చైర్మన్ మల్లం కృష్ణయ్య, కారం అన్వేష్, పద్దం భద్రయ్య, పొడియం నరసింహారావు, ఉపాధి హామీ ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శి రోహిత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫెర్రీ పాయింట్స్ వద్ద కట్టుదిట్టమైన నిఘాను ఏర్పాటు చేశాం


## మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో విస్తృత తనిఖీలు

## ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు



**పినపాక, సూర్య (మేజర్న్యూస్) –** మావోయిస్టు వారోత్సవాలు, ములుగులో ఏడుగురు మావోయిస్టుల ఎన్కౌంటర్ నేపథ్యంలో ఈ–బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్‌కుమార్ తన సిబ్బందితో పాటు టిఎస్ఎస్పీ సిబ్బందితో కలిసి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఈ–బయ్యారం ఎక్స్ రోడ్డు వద్ద, మల్లారం, జానంపేట, దుగినెపల్లి, పలు ప్రాంతాలలో సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. వ్యక్తుల వివరాలు తెలుసుకుంటూ వారి వెంట ఉన్న వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు, ఆర్ఓపి, ఏరియా డామినేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. తమ నివాస ప్రాంతాల్లో ఎవరైన కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినట్లయితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మండలంలో ఉన్న అటవీ గ్రామాల నుండి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ ఉన్నామని అనుమానిత వ్యక్తులు ఎవరైనా గిరిజన గూడెల్లోకి వస్తే ఆశ్రమం కల్పించొదని సూచించారు. గోదావరి పరీవాహక ప్రాంతమైన ఫెర్రీ పాయింట్స్ వద్ద కట్టుదిట్టమైన నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.

# సున్నంబట్టి పాఠశాలను తనిఖీ చేసిన ఎంపిడిఓ




**అశ్వారావుపేట, సూర్య (మేజర్న్యూస్) –** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని సున్నంబట్టి ఆశ్రమ గిరిజన బాలుర గురుకుల పాఠశాలను ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో అందించే ఆహార పదార్థాలను, పరిసరాలను, సరుకుల నిల్వలను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తగిన జాగ్రత్తలు తీసుకొని విద్యార్థులకు భోజనాన్ని అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ప్రసాదరావు, గ్రామ కార్యదర్శి, ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహనా సదస్సు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**



స్థానిక యస్.బి.ఐ.టి. ఇం జనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు ఇంజనీ రింగ్ విద్యార్థులకు జరిగిన మాదకద్రవ్యాల నిర్మూలన సదస్సులో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజో మిలాఖాన్ ముక్య వక్తగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తను దైనందిక జీవితంలో క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఉదయకాలమున ద్యాసంతో పాటు శారీరక శ్రమను అలవాటు చేసుకోవాలని తద్వారా జీవితంలో ఎదుం ొయ్యే ఒత్తిడిని. సవాళ్ళను సులువుగా ఎదుర్కోవచ్చని తెలిపారు. ప్రస్తుత కాలంలో యువత ఒత్తిడి కారణంగా చెడు వ్యసనాలకు బానిసలై, తమ విలువైన జీవితాన్ని నష్టపరచుకోవటమే కాకుండా తమ యందు ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు తీవ్రమైన నైరాశ్యానికి లోనుచేస్తు న్నారని తెలిపారు. విద్యార్థులందరు మదకద్రవ్యాల విషయంలో అప్రమత్తంగా ఉండి తోటి స్నేహితులు ఎవరైనా ఇటువంటి వ్యసనాలకు లోనైతే సామాజిక బాధ్యతగా బాధితుల వివరాలు సంబందిత శాఖా అదికారులకు సమాచారము అందిచటం ద్వారా వారి యొక్క ఉజ్వల భవిష్యత్తును కాపాడిన వారవుతారని తెలిపారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థు లు తమ దృష్టిని విద్య మరియు భవిష్యత్తు వైపు కేంద్రీకరించాలని, చెడు అలవాట్లకు చోటు ఇవ్వకు ండా భవిష్యత్తును దృష్టిలో 'పెట్టుకొని ప్రణాళికలు సిద్ధపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మరియు ట్రైనీ కలెక్టర్ మృణాల్ ఠాకూర్ ను కళాశాల చైర్మన్ మరియు ప్రిన్సిపాల్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వెల్ఫర్ ఆఫీసర్ రాంగోపాల్రెడ్డి మరియు డి.సి.పి.ఓ. విష్ణువందన విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి, ప్రిన్సిపాల్ డా. బి. రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యన్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

### సమాజంలో ఎలాంటి వివక్ష లేకుండా ట్రాన్స్‌జెండర్లకు

# సమగ్ర వైద్యం అందించేందుకు మైత్రి ట్రాన్స్ క్లినిక్ విభాగం ఏర్పాటు






**ఖమ్మం (సూర్య బ్యూరో):**

సమాజంలో ఎలాంటి వివక్ష లేకుండా ట్రాన్స్‌జెండర్ల కు సమగ్ర వైద్యం అందించేందుకు మైత్రి ట్రాన్స్ క్లినిక్ విభాగం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ట్రాన్స్ జెండర్ల కోసం ప్రత్యేక వైద్య సేవలందించేందుకు మైత్రి ట్రాన్స్ క్లినిక్ కు కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ హాస్పటల్ నందు ట్రాన్స్ జెండర్స్ తో మాట్లాడారు. ఇక్కడ ఇంక ఏలాంటి వైద్య సదుపాయాలు కావాల్సి ఉంది అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మెడికల్ కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆస్పత్రుల్లో ట్రాన్స్‌జెండర్లకు క్లినిక్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఇందులో భాగంగా ప్రత్యేక వార్డు, ఓపీ సేవలను అందుబాటులోకి తెచ్చామని అన్నారు. జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ట్రాన్స్ జెండర్ల కోసం ఏర్పాటు చేస్తిన మైత్రి క్లినిక్ లో ఓపీ సేవలు వైద్యులు అందిస్తారని తెలిపారు. మైత్రి క్లినిక్ లో సేవలందించేందుకు ప్రత్యేకంగా వైద్యులను నియమించామని, ఇందులో జనరల్ ఫిజిషియన్, నర్సు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు, వార్డులోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుందని, వీరి కోసం ప్రత్యేకంగా వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. అనంతరం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నందు నిర్వహించిన ప్రజాపాలన విజయ దినోత్సవ కార్యక్రమం లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. వైద్య వృత్తి దేవుడితో సమానం అని, మీరు భవిష్యత్తులో మంచి డాక్టర్ లుగా ప్రజలకు గొప్ప సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, వైద్యాధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుడికి ఆర్థిక వితరణ

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



మండల పరిధిలోని రాపల్లి గ్రామానికి చెందిన మోదుగు రాంబాబు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురౌవడంతో, కుటుంబ ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రమే ఉండడంతో రాంబాబుకు వైద్య ఖర్చుల నిమిత్తం మాతృదేవోభవ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ జి మహేష్ రెడ్డి రూ.5000 ల చెక్ ను వితరణగా కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో సంస్థ కో ఆర్డినేటర్ బి పృథ్వీరాజ్ పాల్గొనడం జరిగింది. మాతృదేవోభవ స్వచ్ఛంద సేవా సంస్థ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సేవా భావంతో పేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు ముందుకు రావాలని మహేష్ రెడ్డి కోరారు.

# లింగగూడెం మాజీ సర్పంచ్ మృతి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



సుదీర్ఘకాలం సర్పంచ్ గా సేవలందించిన లింగగూడెం మాజీ సర్పంచ్ పద్దం జోగయ్య (80) సోమవారం మృతి చెందాడు. పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామానికి చెందిన పద్దం జోగయ్య 1988 సంవత్సరంలో మొదటిసారి టిడిపి పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఎన్నికై 25 సంవత్సరాలు సర్పంచ్ గా ఎన్నికవుతూ గ్రామానికి సేవలు అందించారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలు అభివృద్ధి పనులతో లింగగూడెం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతికి పలువురు సంతాపం తెలియజేశారు.

# రెండో విడత గొర్రెల పంపిణీ చేయాలి

**– ప్రజా భవన్ ముట్టడికి జిఎంపిఎస్ పిలుపు.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



రెండు లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి మోసం చేస్తున్నదని అందుకు నిరసనగా ఈ నెల 9న ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గొర్రెల కల పెంపకం దారుల రాష్ట్ర కమిటీ సభ్యుడు మామిడి వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరుపతిరావు పిలుపునిచ్చారు. గ్రామాలలో ఉన్న కురుమ, యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రజా భవన ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గొల్ల కురుమల పట్ల 6గత బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించినట్టే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. 80 వేలమంది మూడేళ్ల క్రితం లబ్ధిదారుల వాటా కింద ఒక్కొక్కరు రూ. 43,750 చొప్పున డీడీలు తీశారని తెలిపారు. మూడేళ్లుగా డీడీలు దగ్గర పెట్టుకుని నేటి ప్రభుత్వం వారికి గొర్రెలు ఇవ్వకుండా డీడీలు వాపస్ ఇవ్వడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. అప్పులు చేసి వడ్డీలు కట్టుకుంటూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రెండు సంవత్సరాలుగా పశు వైద్యశాలలో కనీసం మందులు కూడా అందుబాటులో ఉండటం లేదని పలు వ్యాధులతో గొర్రెలు మరణిస్తున్నాయని అన్నారు. నేటికీ ప్రభుత్వానికి గొల్ల కురమల సంక్షేమ పట్ల ఒక స్పష్టమైన విధానం లేదని అన్నారు. ఇప్పటికి పశుసంవర్ధక శాఖ ప్రత్యేకమైన మంత్రి లేరని శాఖకు ప్రత్యేక డైరెక్టర్ ను ఇతర అధికారులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, రాములు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, వెంకట రాములు, పుల్లయ్య పాల్గొన్నారు

## విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా సంక్షేమ శాఖ అధికారులు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, ఐఏఎస్ ని, ఖమ్మం నగరంలోని మైనారిటీ గురుకుల ప్రాంగణంలో తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం తరపున మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆకునూరి మురళి మాట్లాడుతూ వసతి గృహాలలో విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన మెనూ సక్రమంగా అమలు చేయాలని, విద్యార్థుల చదువు పట్ల శ్రద్ధ తీసుకోవాలని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి యన్.విజయలక్ష్మి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ డి బి సి డి ఓ శ్రీమతి జి.జ్యోతి , ఖమ్మం ఏ టి డి ఓ శ్రీమతి బి.సత్యవతి , టి .హెచ్. డబ్ల్యు. ఓ. ఎస్ .ఫోరమ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు,. కార్యదర్శి నెల్లూరి .నాగేశ్వరరావు, హెచ్ డబ్ల్యు ఓ. సిహెచ్.నాగమణి, పి.హనువంతురావు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షణలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



**–పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కట్టా శేఖర్**

**ఖమ్మం ,సూర్య (మేజర్ న్యూస్):**

సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు కట్ట శేఖర్, ఖమ్మం అర్బన్ మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా అన్ని మండలాల్లో నిరసన దీక్ష శిబిరాలు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగు లేనటువంటి సిఆర్పిలు,ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు, ఐఇఆర్పిలు, మెసెంజర్లు మొదలైన వారికి సంఘీభావం ప్రకటిస్తూ విద్యాశాఖకు మూల స్తంభాలాంటి సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్ అయినటువంటి మూలవేతనం ఇవ్వాలని, రెగ్యులర్ చేయాలని ,సాధారణ సెలవులు మంజూరు చేయాలని, ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలో పనిచేస్తున్నటువంటి సిఆర్పిలు ఎంఐఎస్ కోఆర్డినేటర్లు ఐఆర్పిలు మెసెంజర్లు పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# నిర్దేశ్శిత లక్ష్యం మేరకు హెచ్.ఐ.వి. పరీక్షలు నిర్వహించాలి....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-తల్లి కావడం ఒక వరం... పుట్టబోయే బిడ్డకు హెచ్.ఐ.వి. రాకుండా కాపాడుకోవడం మన ధర్మం...**

**-తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా జిల్లాకు కేటాయించిన అంబులెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం (సూర్య బ్యూరో): నిర్దేశిత లక్ష్యం మేరకు జిల్లాలో హెచ్ఐవి పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా జిల్లాకు కేటాయించిన అంబులెన్స్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో అంబులెన్స్ ద్వారా పక్కా కార్యాచరణ ప్రణాళిక తో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం హెచ్.ఐ.వి. పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. అంబులెన్స్ లో హెచ్.ఐ.వీ. ధృవీకరణ పరీక్ష నిర్వహణకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉంటాయని, పూర్తిగా ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు.తల్లి కావడం ఒక వరమని, పుట్టబోయే బిడ్డకు హెచ్.ఐ.వి. రాకుండా కాపాడుకోవడం మన ధర్మమని ప్రచారం చేయాలని అన్నారు. తల్లికి హెచ్ఐవి పాజిటివ్ వస్తే మందుల ద్వారా పుట్టబోయే బిడ్డకు సంక్రమించకుండా నివారించవచ్చని, ఈ అంశం విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతి రోజు అంబులెన్స్ ఎక్కడ పర్యటిస్తుంది, పరీక్షలు ఏ విధంగా జరుగుతున్నాయి మొదలగు నివేదిక అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, అదనపు డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. డి. రామా రావు, డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. సైదులు, జాగృతి ఎన్.జి.ఓ. ప్రోగ్రాం మేనేజర్ కె. కొండల రావు, వై.ఆర్.జి. ఎల్.డబ్ల్యు.ఎస్. డి.ఆర్.పి. -వి. శివ, జనవాని ఎం.జి.ఓ. ప్రోగ్రాం మేనేజర్ ఏ. సుందర్ రావు, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ యూనిట్ ప్రతినిధులు డి. సత్యకుమార్, ఎం. నాగయ్య, ఎం.డి. మహమ్మద్ అలీ, వీరయ్య, రామకృష్ణ, జి.జి.హెచ్. కౌన్సిలర్ రంగారావు, ల్యాబ్ టెక్నీషియన్ డి.సురేష్, సుధాకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి ....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**







ఖమ్మం (సూర్య బ్యూరో): ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు సమర్పించిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కలెక్టరేట్ లో చేయూత పింఛనులు, సదరం సర్టిఫికెట్ లకు సంబంధించిన దరఖాస్తు, ఫిర్యాదుల సహాయక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజ తో కలిసి పరిశీలించి వచ్చిన దరఖాస్తులను రిజిస్టర్ లో ఎప్పటికప్పుడు నమోదు చేసి పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని ఆదేశించారు.గ్రీవెన్స్ సెల్ లో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన క్రింద శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు బ్యాంకర్లు లోన్ల విషయంలో ఇబ్బందులు పెడుతున్నారని, వీటిని పరిష్కరించి లబ్ధిదారులకు రుణాలు త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు రాస్తు నిబంధనల ప్రకారం రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు.బోనకల్ మండలానికి చెందిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రతినిధులు మండల కేంద్రంలో ఉన్న 3 మద్యం దుకాణాలలో మద్యం అధిక రేట్లను అరికట్టాలని, బెల్ట్ షాపులను నియంత్రించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరం వేణుగోపాల్ నగర్ కు చెందిన ఎం. వెంకట నరసమ్మ తన ఇంటికి ఆన్ లైన్ పన్ను జనరేట్ కావడం లేదని, తమ ఇంటి నెంబర్ కూడా తప్పుగా నమోదు అయిందని, వీటిని సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. తిరుమలాయపాలెం మండలం రమణ తండా కు చెందిన ఎం. సునీత ఆశ వర్కర్ గా పని చేస్తున్నానని, ఆరోగ్య సమస్యల వల్ల మధ్యలో విధులకు హాజరు కాలేదని, ప్రస్తుత ఆరోగ్యం కుదుటపడిందని తనకు మరోసారి ఆశ వర్కర్ గా విధులలో చేర్చుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీలాద్రి ఆలయ కార్తీక మాస ఆదాయం లెక్కింపు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



పెనుబల్లి మండలం నీలాద్రీశ్వర ఆలయంలో కార్తీక మాస హుండీ ఆదాయాన్ని దేవాదాయ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ క్షణంలో సోమవారం లెక్కించారు. స్వామివారికి కార్తీక మాసంలో హుండీ, కానుకల ద్వారా భక్తులు రూ. 7 లక్షల 63వేల 981 సమర్పించడంతో ఆదాయం చేకూరిందని అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, డైరెక్టర్స్ రామిశెట్టి శ్రీను, అర్చకులు ఆదిత్య శర్మ, సిబ్బంది శ్రీధర్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పశువర్ధక శాఖ జేడి ని సన్మానించిన :-బొడ్డు వెంకటేశ్వర్లు



వైరాసూర్యమేజర్ న్యూస్:- ఖమ్మం జిల్లా పశువర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ గా నియమితులైన డాక్టర్ కె వెంకటనారాయణ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలు వాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించిన ఖమ్మం జిల్లా గోపాలమిత్ర అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి డి శేషగిరిరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డు కృష్ణయ్య కమిటీ సభ్యులు ఈ ప్రభాకర్ జెకె ప్రసాద్ ఎస్ కె సుభాని పాల్గొని జెడిని సన్మానించడం జరిగినది

## తోపుడు బండ్లు వితరణ



వైరాసూర్యమేజర్ న్యూస్:- వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పనితి లక్ష్మి రాయి రవళి మహిళలకు వైరా లయన్స్ కంటి ఆసుపత్రి నందు ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా తోపుడుబండ్లను (పుష్కార్ట్స్) సోమవారం అందించారు ఈ కార్యక్రమంలో జీఎస్టీ కోఆర్డినేటర్ వుండ్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు క్లబ్ సెక్రెటరీ అబ్బూరి రమేష్ మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు చెరుకూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో ఇసుక ర్యాంపులు ప్రారంభం

**- మహిళ సంఘాలకు ఇసుక ర్యాంపులను అప్పగించిన అధికారులు**



మధిర, సూర్య మేజర్ న్యూస్: మధిర మండల పరిధిలో ఇసుక అక్రమ రవాణాకు స్వస్తి చెప్పాలని ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం ఇసుకను ర్యాంపుల నుండి డ్వాక్రా మహిళ సంఘాల ద్వారా తోలుకునేందుకు అధికారులను ఆదేశించారు. సోమవారం మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో మాజీ సర్పంచ్ నిడమానూరి సంధ్య ఆధ్వర్యంలో ఇసుక తోలకాలను అధికారులు ప్రారంభించారు. గృహ నిర్మాణాలు మొదలైన అవసరాలకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మధిర తహసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి, ఇ ఓ ఆర్ డి శాస్త్రి, కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీ, మధిర మాజీ ఏఎంసీ చైర్మన్ రంగా హనుమంతరావు, అద్దంకి రవికుమార్, చావా వేణు,సిపిఐ నాయకులు బెజవాడ రవిబాబు, డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పంట కాల్వలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): పిచ్చి మొక్కలతో నిండియున్న పంట కాల్వలకు ప్రభుత్వం వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని సిపిఎం, సిపిఐ నాయకులు రాపల్లి గ్రామ రైతులతో కలిసి సోమవారం పంట కాల్వలను పరిశీలించారు. అనంతరం బోనకల్ రైతు వేదికలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మండల ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం వినతి పత్రం అందించారు. పంట కాల్వలకు మరమ్మతు పనులు చేపడితే వైరా ప్రాజెక్టు నుండి రాపల్లి గ్రామ రైతులకు చెందిన సుమారు300 ఎకరాల పంట పొలాలకు సాగునీరు అందుతుందని తహసీల్దార్ పున్నం చందర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, కిలారు సురేష్ యంగల ఆనందరావు, బంధం శ్రీనివాసరావు, ఏనుగు రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన లబ్దిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలి

## -జిల్లా కలెక్టర్‌కు తాండ్ర వినోద్ రావు వినతి పత్రం అందజేత





**ఖమ్మం సూర్య ప్రతినిధి**

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంలో ఖమ్మం జిల్లా నుండి ఎంపికై శిక్షణ తీసుకున్నటువంటి లబ్ధిదారులకు బ్యాంకర్లతో మాట్లాడి వెంటనే రుణాలు మంజూరు చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ కు బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం చేతివృత్తుల వారి అభివృద్ధికి తోడ్పాటు ను అందించడానికి, పేదలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి బాసటగా నిలిచి వారి ఆర్థిక స్థితిని మెరుగు పరిచేందుకు ఈ పథకం తీసుకు వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకాన్ని అటకెకించారని, ఈ పథకంలో దరఖాస్తు చేసుకున్న కుల వృత్తులు వారికి శిక్షణ ఇచ్చి వారి ఆర్థిక స్థితి మెరుగుపర్చడానికి నిధులు మంజూరు చేయాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని అన్నారు. బీజేపీ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కొరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా తెచ్చిన ఈ పథకం అమలు అయితే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బీజేపీ వైపు చూస్తారనే భయంతోనే ఈ పథకాన్ని అటకెకించారనీ వారు మాట్లాడారు. బ్యాంకర్ల తో మాట్లాడి వెంటనే రుణాలు మంజూరు అయ్యేలా చేయాలని కోరారు. ఇదివరకే కొంతమందికి శిక్షణ ఇప్పించారని, వారికి ఇంతవరకు రుణాలు మంజూరు కాలేదని వెంటనే శిక్షణ పూర్తయిన వారికి రుణాలు మంజూరు చేసి వారికి చేయూత అందించాలని కోరారు. లేని పక్షంలో పేద ప్రజల తరఫున పోరాటం చేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్న రవి, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అంజయ్య, 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, SC మోర్చ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్, దొంతు జ్వాలా గౌడ్, రుద్ర గాని మాధవ్, అపతి రామారావు, చల్లా నాగులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి

## -బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు





**ఖమ్మం సూర్య ప్రతినిధి**

సిఐటియు ఆశ వర్కర్ల యూనియన్ ఆద్వర్యం లో ఆశ వర్కర్ల సమస్యలను తీర్చాలని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు కు వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ, ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందించడం లో కీలక పాత్ర పోషిస్తున్నారని , చాలి చాలని వేతనాలతో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని, ఎన్ని ప్రభుత్వాలు మారిన వారి సమస్యల పట్టించుకోవడం లేదని అన్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవి, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అంజయ్య, 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, SC మోర్చ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్, దొంతు జ్వాలా గౌడ్, రుద్ర గాని మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు పొలాలకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు...

*-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు*

*-సంక్రాంతి నాడు మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన*

*-66 కోట్లతో 36 చెరువులు నింపేలా మంచుకొండ ఎత్తిపోతల పథకం రూపకల్పన*

*-500 కోట్లతో రఘునాధపాలెం మండల అభివృద్ధికి చర్యలు*

*-ఆయిల్ పామ్ పంటతో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ కంటే అధికంగా రైతులకు ఆదాయం*

*-రఘునాథపాలెం మండలంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల*





**ఖమ్మం (సూర్య బ్యూరో):**



రైతు పొలాలకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి రఘునాథపాలెం మండలంలో పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులతో శివాయి గూడెం గ్రామం నందు 21 లక్షల 50 వేలతో చేపట్టిన (5) అంతర్గత సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, పువ్వాడ నగర్ గ్రామం నందు 78 లక్షలతో చేపట్టిన 11 అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, మంచుకొండ గ్రామంలో ఒక కోటి 34 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మంచుకొండ గ్రామం తో అనేక సంవత్సరాలుగా తనకు పరిచయం ఉందని, ఇక్కడ మంచి నీళ్లు, పాఠశాలలో నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో భాగం పంచుకునే అవకాశం తనకు లభించిందని అన్నారు. రైతాంగం, పేద ప్రజల కోసం భగవంతుడు తనకు ఇచ్చిన శక్తి మేరకు కృషి చేస్తున్నానని, ఖమ్మం జిల్లాలో ముందు సాగునీరు, తరువాత రహదారులు, విద్య, వైద్యం అభివృద్ధికి బాధ్యత తీసుకొని, మన ఖమ్మం జిల్లా సస్యశ్యామలంగా ఉండే విధంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు ఖమ్మం జిల్లాలో రైతుల పొలాలకు సాగునీరు అందించేందుకు అవసరమైన చెరువుల పునరుద్ధరణ, ఎత్తిపోతల పథకం, కాలువల నిర్మాణం చేశామని, చివరకు గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు తీసుకుని వస్తే తనకు రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన ప్రజల రుణం తీర్చుకున్నట్లు అవుతుందని అన్నారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ను ఒప్పించి పెండింగ్ పంపు పనులు పూర్తి చేసి ఎత్తిపోతలను ప్రారంభించామని, కాలువలు నిర్మించాల్సి అవసరం ఉందని అన్నారు. రఘునాథపాలెం మండలానికి సాగునీరు అందించేందుకు బుగ్గ కాలువ పనులు మంజూరు చేసినప్పటికీ ఆ పనులను కాంట్రాక్టర్లు చేయలేకపోయారని మంత్రి తుమ్మల తెలిపారు. రఘునాథ పాలెం మండలంలో ఉన్న చెరువులు త్వరగా నింపేందుకు సాగర్ నీళ్లను అత్యవసరంగా తీసుకొని రావాలని 66 కోట్లతో మంచుకొండ ఎత్తిపోతల పథకం శ్రీకారం చుట్టామని, దీని వల్ల 36 చెరువులు నింపేటట్లు రూపకల్పన చేయడం జరిగిందని, ప్రజలు సహకరిస్తే సంక్రాంతి నాటికి పనులకు శంకుస్థాపన చేస్తామని, వేసవి పూర్తయ్యే లోపు ప్రాజెక్టు పూర్తి చేసి చెరువుల నింపే బాధ్యత తాను తీసుకుంటానని మంత్రి తెలిపారు. 500 కోట్లతో రఘునాథపాలెం మండల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మండలంలోని అంగన్వాడీ భవనాలు నిర్మాణం, పాఠశాలల్లో మౌళిక వస్తువుల కల్పన, ప్రతి ఇంటికి మంచి నీరు, సాగు నీటి వసతి కల్పిస్తున్నామని అన్నారు. మండలంలో రైతులతో చర్చించి పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, ఆయిల్ పామ్ పంటకు కోతులు, అకాల వర్షాల వంటి అనేక సమస్యలు ఉండవని, సాఫ్ట్ వేర్ ఇంజినీర్ కంటే అధికంగా రైతులకు ఆదాయం వస్తుందని అన్నారు. రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని, పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు పంటల బీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తున్నామని, అర్హులు ఎవరికైనా పథకాలు అమలు కాకపోతే మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రంలో





దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. విద్యుత్ నిరంతరాయంగా సరఫరా చేస్తున్నామని, డైట్ చార్జీలు, మెస్ చార్జీ లు గణనీయంగా పెంచామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యత అందిస్తూ లబ్ధిదారు లను ఎంపిక చేయాలని, ఎటువంటి అవకత వకలు పాల్పడ వద్దని మంత్రి సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, మంచుకొండ గ్రామంలో కోటి 30 లక్షల విలువ గల సీసీ రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులు ప్రభుత్వం మంజూరు చేసిందని, వీటిని నాణ్యతతో పూర్తి చేసుకోవాలని అన్నారు. ఇతర జిల్లాలతో పోల్చితే మన దగ్గర మెరుగైన రోడ్లు ఉన్నాయని తెలిపారు. గ్రామాలలో ఏర్పాటు చేసే వీధి దీపాలను గ్రామ పంచాయతీ నిధులతో నిర్వహించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో అనవసరంగా పెద్ద వీధి దీపాలు పెడితే పంచాయతీ నిధులు వృధా అవుతాయని అన్నారు. గ్రామాలకు ప్రాధాన్యతగా అవసరమైన అంశాలను గ్రామసభ నిర్వహించి పారదర్శకంగా నిర్ణయించాలని తెలిపారు. పన్నుల నుండి అవసరం ఉన్న పనులను ముందు వరుసలో చేపట్టాలని, గ్రామ పంచాయతీలకు కేటాయించిన నిధులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిజాలు నిగ్గు తేల్చాలి

-అవినీతి అధికారులు,నాయకులపై చర్యలు తీసుకోవాలి
-డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులకు కేటాయించాలి
-తీవ్ర చర్చకు దారితీసిన డబుల్ ఇండ్ల ఆక్రమణ
-మండిపడుతున్న రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్):**
డబుల్ బెడ్ రూములు సంతలో చింతపండులా అమ్ముకున్న వ్యవహారంపై నిరసనలు పెల్లుబుకుతున్నాయి. అవినీతికి పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించ కుండా శిక్షించాలని మండల ప్రజలతో పాటుగా రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. చర్ల మండల పరిధిలోని లక్ష్మీ కాలనీలో గత ప్రభుత్వం నిర్మించిన రెండు పడక గదుల ఇళ్ళను కొందరు మాజీ ప్రజాప్రతినిధులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై అమ్ముకున్నారనే విషయాన్ని బహిర్గత పరుస్తూ సూర్య దినపత్రికలో కథనాలు వెలువడుతున్న విషయం విదితమే. సూర్య కథనాలకు కాంగ్రెస్, సిపిఎం పార్టీల నాయకులు, తుడుందెబ్బ నాయకులు స్పందించారు. డబుల్ బెడ్ రూములు అర్హులైన పేదవారికి లాటరీ పద్ధతిలో కేటాయించకుండా లక్షల రూపాయలు లంచంగా తీసుకొని అనర్హులకు కట్టబెట్టిన మాజీ ప్రజా ప్రతినిధులు, వారికి సహకరించిన గత రెవెన్యూ అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఆక్రమణదారులను సదరు ఇళ్ళ నుంచి ఖాళీ చేయించి అర్హులైన పేదలకు ఇవ్వాలంటున్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలోనే ఇద్దరు ప్రజా ప్రతినిధులు (ప్రస్తుతం మాజీలు) ఉమ్మడి పంచాయితీలోని పేదలకు అన్యాయం చేసి ఇతర ప్రాంతాలకు చెందినవారి నుండి డబ్బులు తీసుకొని ఇళ్లను అప్పగించారని తెలుస్తుంది. పంపిణీ చేయకుండానే ఇళ్లు ఆక్రమణలకు గురయ్యాయని తెలిసి విచారణ జరిపి చర్యలు తీసుకోవలసిన రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉదాసీన వైఖరి ప్రదర్శించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను వక్రీకరించి ఆక్రమణ దారులనే అర్హులుగా తేల్చుతున్న అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి డబుల్ బెడ్ రూములను న్యాయమైన పద్ధతిలో అర్హులైన పేదవారికి కేటాయిం చాలని కోరుతున్నారు.

**ప్రజాప్రతినిధుల ముసుగులో అవినీతికి పాల్పడడం సిగ్గుచేటు....... చీమలమర్రి మురళీకృష్ణ..... సీనియర్ కాంగ్రెస్ నాయకుడు**



ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు వారి మేలుకోరాలిగానీ స్వలాభం కోసం అవినీతికి అక్రమాలకు పాల్పడకూడదు. అర్హత కలిగిన వారికి పంపిణీ చేయవలసిన డబల్ బెడ్ రూములు అమ్ముకోవడం అత్యంత దారుణం. తక్షణమే ఈ వ్యవహారంపై జిల్లా స్థాయి అధికారులు విచారణ జరిపి ఆక్రమణదారులను ఖాళీ చేయించి ఉమ్మడి మేజర్ పంచాయతీ పరిధిలోని అర్హులైన పేదలను గుర్తించి లాటరీ పద్ధతి ద్వారా 25 ఇళ్లను పంపిణీ చేయాలి.

**పేదలను మోసం చేయడం దుర్మార్గం....... మచ్చ రామారావు..... సిపిఎం మండల కార్యదర్శి**



పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశా ఎడుతున్న పథకాలను పక్కదారి పట్టించి అమ్ముకొని సొమ్ము చేసుకోవడం దుర్మార్గం. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారు ఎవరైనా సరే ఉపేక్షించేది లేదు.
డబుల్ బెడ్ రూమ్ ల అమ్మకాల వ్యవహారంలో సంబంధం ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకుని, అక్రమణలకు గురైన ఇళ్లను ఖాళీ చేయించి అర్హులకు పంపిణీ చేయకపోతే దశల వారి పోరాటాలకు సిద్ధం.

## ప్రజల ఆకాంక్షల అనుగుణంగా పాలన సాగిస్తాను..

-సింగరేణికి కళ తేస్తాను.. ఎమ్మెల్యే
-సింగరేణి మండలంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 3)తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షల అనుగుణంగా పాలన సాగుతుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. సోమవారం కారేపల్లి మండలంలోని 15 గ్రామాలలో అభివృద్ధి పనులకు డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌తో కలిసి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుకు రుణమాఫీ, ధాన్యంకు మద్దతు ధర కల్పనతోపాటు బోనస్ చెల్లింపులతో సీఎం రేవంత్ రెడ్డి పండుగ వాతావరణ కల్పించారన్నారు. పోడుకు హక్కుల కల్పించి ఏజన్సీలో గొడవ లేకుండా చేశామన్నారు. పోడు భూములలో బోర్లు, విద్యుత్ సౌకర్యం కల్పించామన్నారు. కారేపల్లి కళ తేస్తామన్నారు. నాన్ ఎజన్సీ గ్రామం కావటంతో అన్ని శాఖల సహకారంతో కారేపల్లిని తీర్చిదిద్దుదామన్నారు. కారేపల్లి నుండి పేరుపల్లి వరకు డబల్ రోడ్‌కు రూ. 6కోట్లు కేటాయించామని ఇది పేరుపల్లికి వస్తుందన్నారు. రెండో విడుత పేరుపల్లి నుండి మాధారం వరకు రోడ్డు పనులు జరుపుతామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, సోసైటీ చ్కెర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, పీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, దొబ్బల సౌజన్య, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, నాయకులు బానోత్ రాంమ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్, మల్లెల నాగేశ్వరరావు, బానోత్ దేవ్లానాయక్, నర్సింగ్ శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, బానోత్ హిరాలాల్, సురేందర్‌మనియార్, కడియాల సుధాకర్, పొలగాని శ్రీనివాస్, యాకూబ్ అలీ, బోళ్ల రమేష్, అజ్మీర ఈరు, బోడ సెట్రాం, నాగండ్ల జగన్ రావు కుర్సం సత్యనారాయణ, షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్ ఢీ కొట్టిన కారు





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి పట్టణంలో ఓ ప్రైవేట్ పాఠశాల బస్ కి పెను ప్రమాదం తప్పింది. 50 మంది విద్యార్థులతో సత్తుపల్లి వస్తున్న స్కూల్ బస్సును. ఎదురుగా వస్తున్న ఓ కారు ముందు వెళ్తున్న సైకిల్ ను తప్పించబోయి స్కూల్ బస్సు ను ఢీకొట్టింది. దీంతో స్కూల్ బస్ పక్కకు జరిగి ఆగిపోయింది. కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది. ఈ ఘటనలో చిన్నచిన్న గాయాలతో విద్యార్థులు, కారులో ప్రయాణిస్తున్న వారు బయటపడ్డారు.

## పారామెడికల్ కళాశాలను వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) -**
తెలంగాణ రాష్ట్ర ప్రభుతల్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు నిలర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం ఆరోగ్యదినోత్సవం కార్యక్రమం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, హైదరాబాద్ నుండి వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా నర్సింగ్ కాలేజీలు ప్రారంబి,ంచారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పారామెడికల్ కళాశాలను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ పారామెడికల్ కళాశాలలో 30 డిఎంసిటి, 30 డయాలసిస్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజకుమార్, వైస్ ప్రిన్సిపాల్, డాక్టర్లు, వైద్య, నర్సింగ్ విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమం విస్మరించి పాలిస్తున్న కాంగ్రెస్..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి డిసెంబర్2)తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని విస్మరించిందని బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు సాగబోయిన సతీష్ విమర్శించారు. సోమవారం కారేపల్లి మండలం మొట్లగూడెంలో జరిగిన యూత్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతును విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం పండుగల పేరుతో హడావిడి చేస్తుందన్నారు. కాంగ్రెస్ మోసాన్ని రైతులు గ్రహించారన్నారు. రెండు విడుతల రైతు బంధు ఇవ్వలేదని, రుణమాఫీ సగం కూడా కాలేదన్నారు. రైతు పెట్టుబడికి అప్పులు తెచ్చుకోని వ్యవసాయం చేస్తున్నాడన్నారు. మిర్చి ధర పూర్తిగా పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో చేసింది ఏమి లేదన్నారు. 6 గ్యారంటీలు అర కొరగా ఇస్తూ అన్నింటిని అమలు చేశామని గొప్పలు పోతున్నారని ఎద్దెవా చేశారు. ప్రభుత్వం వ్యతిరేకతో రోడ్డుపైకి ప్రజలు వస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కృష్ణారావు, కనకం ఉపేందర్, వాంకుడోత్ పూర్ణ, బర్ర రాంనాథం, నామ శంకర్, బర్ర ధరయ్య, బర్ర రవి తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని శంకుస్థాపన చేసిన

-రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి







**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
సీసీ రోడ్లకు గువ్వలగూడెం గ్రామంలో శంకుస్థాపన చేసిన రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని శంకుస్థాపన చేసిన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కొరకు పాటుపడుతుందని అన్నా రు.మండలంలోని వివిధ గ్రామాల్లో సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు.ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఇటీవల మండల కేంద్రంలో దారుణ హత్యకు గురైన భార్య భర్తలు ఎర్ర కృష్ణమూర్తి (60)భార్య కృష్ణ కుమారి (58)కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యంగా ఉండాలని చెప్పారు .మండలంలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల,గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బ్యాంకు రుణం ఉన్న ప్రతిరైతుకురుణమాఫీ చేయాలి

### -పూసల పాడు సోసైటి ఎదుట రైతులు నిరసన



**వైరాసూర్యమేజర్ న్యూస్:**

రైతులందరికీ ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఏలాంటి మినహాయింపు లేకుండా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం వైరా మండలం పూసల పాడు సోసైటి ఎదుట రైతులు నిరసన వ్యక్తం చేసి సిఈఓ కృష్ణ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు , జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి అయింది అని రెండు లక్షల రూపాయలు పైన ఉన్న రైతులకు తర్వాత విడదల వారిగా చేస్తామని ప్రకటించడం తో రెండు లక్షల రూపాయలు లోపు బ్యాంకు రుణం ఉన్న రైతులకు రుణమాఫీ కాక గందరగోళం ఒత్తిడి కి గురి అవుతున్నారు అని అన్నారు, ఆధార్ కార్డ్, బ్యాంకు అకౌంట్ పేరులో టెక్నికల్ గా అక్షర దోషాలు ఉంటే రుణమాఫీ జాబితాలో పేర్ల లేకుండా చేశారు అని అన్నారు, ఒక రైతు ఆధార్ నెంబర్ మరో రైతు బ్యాంకు అకౌంట్ నెంబరు తో లింక్ చేశారు అని అలాంటి రైతులకు కూడా రుణమాఫీ చేయలేదు అన్నారు ఈ లాంటి టెక్నికల్ సమస్యలు పరిష్కారం చేసి వెంటనే రైతుల ఎకౌంటుకు రుణమాఫీ సొమ్ము జమ్మ చేయాలని కోరారు. తల్లిదండ్రులు పేరుతో పట్టాదారు పాస్ పుస్తకం ఉండి బ్యాంకు లో వారి పేర్లు తో అప్పు ఉండి అట్టి భూమి బిడ్డలు పేరుతో బదలాయింపు జరిగితే భూమి లేదు అనే పేరుతో రుణమాఫీ చేయలేదు అన్నారు,గత కాలం లో పహాణ నకల పైన పంట రుణాల పొందిన రైతులకు కూడా రుణమాఫీ వర్తించలేదని, రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న రైతులు బ్యాంకు లకు పైన ఉన్న మొత్తం అప్పు చెల్లించారని అన్నారు అనేక గ్రామాల్లో రైతులు రెండు లక్షల లోపు బ్యాంకు రుణం ఉన్న కూడా రుణమాఫీ వర్తించలేదని అంటున్నారని ప్రభుత్వం ప్రతి రైతు బ్యాంకు ఎకౌంటు ని క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు ఎలాంటి మినహాయింపు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలకృష్ణ, మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, తోట నాగేశ్వరరావు, సాంబశివరావు, కోటేశ్వరరావు,రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి కష్టాలు



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వాలు, పాలకులు మారినా గ్రామాల స్థితిగతులు మారడం లేదు. ఒక గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా ఆ గ్రామానికి రోడ్డు సౌకర్యం బాగుండాలి. కాని నేటికీ గ్రామాలకు రోడ్డు నిర్మాణం కలగానే మిగిలిపోయింది. ఫలితంగా గ్రామాల్లో రహదారులు సరిగా లేకపోవడంతో గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు అని. తిరుమలాయపాలెం మండల కేంద్రం లోని ఎంపీడీవో ఆఫీస్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కొక్కిరేణి గ్రామంలో పెండింగ్ లో ఉన్న రోడ్లను త్వరగా పూర్తి చేయాలని వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది తిరుమలయపాలెం హైవే రోడ్డు నుండి నుండి కొక్కిరేణి గ్రామంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వరకు మరియు కొక్కిరేణి గ్రామ సెంటర్ నుండి చింతపల్లి ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డు వరకు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా ఉండి రోడ్డు మంజూరు చేసినా రోడ్డు ప్రారంభ దశలోనే ఆగిపోయింది అలాగే కొక్కిరేణి నల్ల తోపుల చెరువు సరిహద్దులు తెలుపుతూ మిషన్ కాకతీయ ద్వారా చెరువు లో పిచ్చి మొక్కలు తొలగించలని,సాగునీరు తాగునీరు జీవనఆధారమైనది, భక్త రామదాసు కాలువ ద్వారా కొక్కిరేణి చెరువుకు శాశ్వత కాలువ పనులు ప్రారంభించాలని కొక్కిరేణి చెరువు కరకట్టకు మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి ,గౌతమ్ బుద్ధుడు, మహాత్మ జ్యోతిరావు పూలే, సాకలి ఐలమ్మ,సర్వాయి పాపన్న గౌడ్,భక్త రామదాసు, ప్రొఫెసర్ జయశంకర్, బతుకమ్మ ఘాటు తెలంగాణ సాంస్కృతిక చిహ్నాలు నారాయణస్వామి కాలోజీ నారాయణ విగ్రహాలు ఏర్పాటు చేయాలి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.

# ఎన్నికల వేళ ఆరు గ్యారెంటీలు ఏమాయే...?

**- ఏడాదిలో ఒక్క గ్యారెంటీ కూడా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం**

**- కాంగ్రెస్ సంబరాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని వెల్లడి.**

**- బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**




తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడచినా ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీరెడ్డి విమర్శించారు. సోమవారం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 6 అబద్దాలు 66 మోసాలు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యంపై బీజేపీ చార్జిషీట్‌ని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 6 గ్యారంటీలు 420 హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు.100 రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి మాట తప్పారని కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఏ హామీని ఈ ఏడాది కాలంలో నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనపై ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఏమీ చేయకుండానే, కాంగ్రెస్ జరుపుకుంటున్న విజయోత్సవాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని వ్యాఖ్యానించారు.ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు, ఏడాది కాంగ్రెస్ పాలనకు ఏం తేడా లేదన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రతిపక్ష పార్టీగా మాపై ఉందన్న ఆయన రుణమాఫీ ఇప్పటివరకు కొంతమంది రైతులకే జరిగిందని,ఏడాది పూర్తయిన...రైతు భరోసా ఎక్కడ?" అని శ్రీధర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావ, జిల్లా అధికారప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, పాల్గొన్నారు

# సమస్యలు పరిష్కారం చేయని ప్రజావాణి మాకొద్దు

### -గోవిందాపురం ఎల్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలి

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



సమస్యల పరిష్కారం చేయని ప్రజావాణి మాకొద్దు అని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గోవిందాపురం గ్రామానికి చెందిన విద్యార్థులు ప్రజావాణి కార్యాలయం ముందు సోమవారం ఆందోళన నిర్వహించారు. గత సోమవారం ఖమ్మం నుంచి మండల పరిధిలోనే గార్లపాడు వరకు వస్తున్న బస్సుని గోవిందాపురం ఎల్, లక్ష్మీపురం వరకు పొడిగించాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వారం రోజులు గడుస్తున్న అధికారుల నుంచి స్పష్టమైన సమాధానం రాకపోవడంతో విద్యార్థులు ప్రజావాణి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. 'సమస్య పరిష్కారం చేయని ప్రజావాణి మాకొద్దు' అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. విద్యార్థుల ధర్నా వద్దకు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య వచ్చి సమస్య పరిష్కారానికై తహసిల్దార్ పున్నం చందర్ వద్దకు రావాలని నాయకులను, విద్యార్థులను కోరారు. అనంతరం ప్రజావాణి అధికారుల వద్దకు సిపిఎం నాయకులు, విద్యార్థులు వెళ్లారు. మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ కు వారి సమస్యను మరల వివరించారు. వెంటనే తహసిల్దార్ ఖమ్మం ఆర్టీసీ డిఎం తో ఫోన్ లో మాట్లాడి సమస్యను వివరించారు. దీంతో డిఎం స్పందిస్తూ రెండు రోజులలో పరిస్థితులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దొండపాటి నాగేశ్వరావు, సిపిఎం,సిపిఐ మండల కార్యదర్శులు కిలారు సురేష్, యంగల ఆనందరావు నాయకులుగుగులోతు నరేష్, బంధం శ్రీనివాసరావు, గుంపుల జయరాజు ఉన్నారు.

# ఫెంగల్ బెంగ

**-వీడని ముసురు-మారిన వాతావరణం**

**-రహదారులపై ధాన్యం రాశులు, -తేమశాతంతో ధరపై ఆందోళన**

**-పంట కాపాడుకోవడానికి రైతుల పాట్లు**

**-అధికారులు అందుబాటులో ఉండాలని వేడుకోలు**

**వైరా టౌన్(సూర్యన్యూస్):-**



ఫెంగల్ ముసురు వీడ లేదు,రైతుల్లో ఆందోళన ఆగలేదు.ఆకాశంలో మార్పులు ధాన్యం రైతుల కంటిమీద కునుకు లేకుండా చేశాయి.గత మూడు రోజులుగా తుఫాను ప్రకటనలు రైతుల గుండెల మీద కుంపటిలా తయారయ్యాయి. రేయింబవళ్లు కష్టించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో ధాన్యం రైతులు ఆందోళన చెందుతున్నారు. తుఫాన్ ప్రభావంతో ఇప్పటికే కోసిన పంట రోడ్లపై టార్ఫాలిన్లు కప్పిన రైతులు ఏ సమయంలో ఎటు నుంచి ప్రమాదం ముంచుకొస్తుందని కంటిమీద కునుకు లేకుండా క్షణక్షణం భయం భయంగా గడుపుతున్నారు.చాలా గ్రామాల్లో పంట కోసి కుప్పలుగా ఏర్పడి ఉంది. మరోవైపు పచ్చి మీద ఉన్న పంటను కుప్పలుగా వేస్తే దాన్ని రంగు మారే ప్రమాదం ఉందనిరైతులు ఆవేదన చెందుతున్నారు.సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆకాశం మబ్బుగా ఉండడంతో రైతులు ధాన్యాన్ని ఒబ్బిడి చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.

వర్షానికి తడిసిన ధాన్యమైన కొనాలి

రైతులు రాత్రనక పగలనక కష్టించి పండించిన పంట అకాల వర్షాలతో



కర్నాటి వెంకటనరసింహారెడ్డి ( దాచాపురం )



రైతు వేల్పుల జయరాజు (దాచాపురం

పూర్తిగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎటువంటి నిబంధనలు లేకుండా రైతుల దగ్గర్నుంచి కొనాలని మండల పరిధిలోని దాచపురానికి చెందిన రైతు వేల్పుల జయరాజు కోరారు.ɑవ్యవసాయ అధికారులు ధాన్యం పాడవకుండా ఎప్పటికప్పుడు రైతులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని రైతు కర్నాటి వెంకట నరసింహారెడ్డి కోరారు.

# సింహ గర్జన జయప్రదం చేసిన మాల శ్రేణులకు కృతజ్ఞతలు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
హైదరాబాదు నగర నడి బొడ్డున సికింద్రాబాద్గ్రౌండ్ లో జరిగిన మాలల సింహ గర్జన భారీ ఆత్మగౌరవ సభకు అత్యధిక సంఖ్యలో తరలి సభను జయప్రదం చేసిన మాల శ్రేణులకు హిందువులకు మిత్రులకు స్నేహితులకు పుర ప్రముఖులకు జాతి బిడ్డలందరికీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర నేతలు మోటపోతుల బాబురావు దామల సత్యనారాయణలు సోమవారం కృతజ్ఞతలు తెలియజేశారు.సింహ గర్జన భారీ బహిరంగ సభ జయప్రదం కోరుతూ గత 15 రోజులుగా సుదీర్ఘమైనటువంటి సభలో సమావేశాలు మాల పల్లెల్లో ఏర్పాటు చేసి మాలలను సమయత్వం చేసి తమ వంతు బాధ్యతగా సభకు తరలి రావాలని తమ ఆత్మగౌరవాన్ని సాటిపోవాలని తమ జాతి మనగడను కాపాడుకోవాలని తమ పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని తాము చేసిన విజ్ఞప్తి మేరకు వైరా నియోజకవర్గంలో పాటు జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల నుండి తరలి వచ్చినటువంటి నా మాల జాతి ముద్దుబిడ్డలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామంటూ వారు పేర్కొన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల నుండి బస్సుల్లో కారులలో ట్రైన్లో తమకు అవకాశం ఉన్నటువంటి వాహనాలను ఉపయోగించుకొని వేలాది సంఖ్యలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తరలిరావడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల నుండి తరలివచ్చి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సభకు హాజరైన అటువంటి అశేష మాల జాతి బిడ్డలందరికీ తమ ధన్యవాదాలు చెప్పారు.తమ సభలో వర్షం వచ్చినప్పటికీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కుర్చీలను నెత్తిన పెట్టుకొని తమ సభ జరగాలని తమ ప్రతిజ్ఞ నెరవేరాలని తమ అవమానాలు కాపాడుకోవాలని ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకున్నటు వంటి నా మాల జాతి బిడ్డలు అక్కలు, చెల్లెళ్లు అన్నలు తమ్ముళ్లు పెద్దలు చిన్నలు పుర ప్రముఖ ులు వివిధ రంగాల్లో ప్రావీణ్యం పొందినటువంటి ఉద్యోగులు లాయర్లు డాక్టర్లు విలేకరులు మేధా వులు అందరికీ కూడా ఈ జాతి రుణపడి ఉంటు ందని వారు తెలియజేశారు.ఇది ఆరంభం మాత్రమేనని జరగబోయే కురుక్షేత్ర సంగ్రామ పోరాటంలో తమందరు కూడా సిద్ధమై మాలులంతా



మరో పోరాటానికి సన్నద్ధం కావాలని మాలలంతా ఐక్యతతో ముందు ుకు సాగాలని రానున్న కాలంలో నియోజకవర్గ కేంద్రాలలో జిల్లా కేంద్రాలలో మండల కేంద్రాలలో ప్రత్యేకమైనటువంటి సదస్సులు సమావేశాలు ఏర్పాటు చేసుకొని గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి నుంచి అర్బన్ స్థాయి నుంచి మున్సిపాలిటీ కార్పొరేషన్ స్థాయి వరకు మాలలను సమయత్వం చేసి రానున్న కాలంలో మాలల సత్తా మరింత సాటే విధంగా ముందుకు సాగాలని బాబురావు సత్యనారాయణ నువ్వు పిలుపునిచ్చారు.తమ జాతి మనుగడ కోసం ముందుకొచ్చి ఇంత పెద్ద సభను ఆత్మగౌరవంగా జరిపి ముందుకొచ్చినటువంటి శాసనస భ్యులు గౌరవ మాజీ పార్లమెంటు సభ్యులు మాల జాతి ముద్దుబిడ్డ గడ్డం వివేకు వెంకటస్వామి తోపాటు వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు కుండాల వంశీకృష్ణ నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అనేకమంది ప్రజాప్రతినిధులు వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర ఉద్యోగ సంఘాల చైర్మన్ దామల సర్వయ్య జేఏసీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ జి చెన్నయ్య తో పాటు పలువురు నాయకులకు వారు కృతజ్ఞతలు చెప్పారు.రానున్న కాలంలో మీకు మరింత అండగా ఉంటామని మీ పోరాటంలో భాగమైతామని మాలలను మరింత సమయత్వం చేస్తామని తెలియజేస్తూ ఈ సభకు హాజరైనటువంటి ధన్యవాదాలు అభివందనాలు తెలియజేశారు.

# గురుకులాల ప్రభుత్వ పాఠశాలల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి

**-తెలంగాణ విద్య శాఖ చైర్మన్ ఆకునూరి మురళి కి**
**పి.డి.ఎస్.యు ప్రతినిధి బృందం వినతి పత్రం అందజేత**

**ఖమ్మం, సూర్య(మేజర్ న్యూస్):**
పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా గురుకులాలు హాస్టల్స్ ప్రభుత్వ పాఠశాలల పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆకునూరి మురళి సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా పిడిఎస్యు ప్రతినిధి బృందం వారికి అనేక సమస్యల పట్ల వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పిడిఎస్యు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ క్రాంతి జీ మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల కానందున ప్రైవేట్ , ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటున్న గ్రామీణ ప్రాంత బడుగు బలహీన అట్టడుగు సామాజిక వర్గానికి చెందిన పేద విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని సర్టిఫికెట్లు ఇచ్చే క్రమంలో వి రియంబర్స్మెంట్ రాలేదు అనే నెపంతో వారి వద్ద వేలకు వేల రూపాయలు ఫీజు వసూలు చేస్తున్నారని దీనిపై తక్షణమే స్పందించి ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరారు.అదేవిధంగా ఖమ్మం జిల్లాలో జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను గిరిజన వెనకబడ్డ తరగతి బిడ్డలకు అందించాలని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ వారికి నాణ్యమైన రుచికరమైన మధ్యాహ్న భోజనం కల్పించాలని



కోరారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన ఫుడ్ పాయిజన్ ఘటనలను పునరావృతం కాకుండా పటిష్టమైన కమిటీని ఏర్పాటు చేసి తరచూ విజిటింగ్ చేస్తూ నిత్యం పర్యవేక్షించాలని విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాల్లో ఉంటున్న బిసి ఎస్సీ వెల్ఫేర్ సంస్థలకు సొంత భవనాలను ఏర్పాటుచేసి సురక్షిత వాతావరణాన్ని కల్పించాలని, అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలు కళాశాలపై చర్యలు తీసుకోవాలని,విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. లేని పక్షంలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి విద్యార్థుల పక్షాన నిలబడతామని ఈ రాజ్యంపై కలబడి విద్య రంగ సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ నాయకులు భాను శ్యామల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో రమాదేవి



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మండల పరిధిలోని తూటికుంట్ల, సీతానగరం, పెద్దబీరవల్లి, బ్రాహ్మ ణపల్లి, కలకోట, రాయన్న పేట, మోటమర్రి, జానకీపురం, చిన్నబీరవల్లి గ్రామాల్లో సోమవారం ఎంపీడీవో రురావత్ రమాదేవి ఏపీఓ వీవీఎస్ శాస్త్రి తో కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో వార్డుల వారీగా గదుల ఏర్పాటు,టాయిలెట్స్, నీటి వసతులు, ర్యాంప్, వీల్ చైర్లు సదుపా యాలను ఆమె పరిశీలించారు. అనంతరం తూటికుంట్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కొద్దిసేపు మాట్లాడారు. విద్యార్థుల శ్రద్ధగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యా యులకు, గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడ తోపాటు పరిసరాల పరిశుభ్రతతో పాటు విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించే విధంగా ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో పంచాయితీసిబ్బంది పాల్గొన్నారు.

# సాయి తేజ మృతికి మాజీ ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం నగరం, రాపర్తి నగర్‌కు చెందిన నూకారపు కోటేశ్వరరావు కుమారుడు నూకారపు సాయి తేజ యు.ఎస్. చికాగోలో హత్యకు గురైన ఘటనపై మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన సాయి తేజ దుండగుల కాల్పులలో హత్యకు గురికావడం చాలా బాధాకరమని ఆయన పేర్కొన్నారు. సాయి తేజ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. సాయి తేజ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. విదేశాల్లో ఉన్నత చదువుల కోసం వెళ్తున్న విద్యార్థుల భద్రత, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆయన కోరారు. భారతీయ విద్యార్థుల భద్రతకు సంబంధించి అక్కడి దౌత్య కార్యాలయాలు సముచితమైన చర్యలు తీసుకోవాలని నామ విజ్ఞప్తి చేశారు. ఉన్నత చదువులు కోసం ఎన్నో ఆశలతో విదేశాలకు వెళ్లే భారతీయ యువత ప్రాణాలు కోల్పోవడం గత కొన్నేళ్లుగా పునరావృతం అవుతుండటం ఆందోళన కలిగిస్తోందని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విధివిధానాలు రూపొందించా లన్నారు. ఈ ఘటనకు కారణమైన నేరస్థులుకు కఠిన శిక్షను పడేలా కేంద్ర ప్రభుత్వం అక్కడి భారతీయ కార్యాలయాల ద్వారా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

# శత కవి సమ్మేళనంలో కట్టెకోలకు సత్కారం

**-అభినందించిన అమరావతి ఆర్ట్ ఫౌండేషన్‌లు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఆర్ట్ ఫౌండేషన్, అమరావతి ఫౌండేషన్ ల వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద అకాడమీ తొలి అధ్యక్షులు, కళా రత్న డాక్టర్ పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడలోని బుక్ ఫెస్టివల్ సొసైటీ భవనంలో పోయెట్రీ శత కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన కవులు పాల్గొన్నారు. ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కవి, రచయిత కట్టెకోల చిన నరసయ్య 'కొడుకుల్లారా' శీర్షికన రాసిన కవితను ఈ సమ్మేళనంలో ఆలపించారు. అనంతరం జరిగిన సన్మాన సభలో కళా రత్న డాక్టర్ పొట్లూరి హరికృష్ణ, అమరావతి ఫౌండేషన్ అధ్యక్షులు విజయలక్ష్మి. కళాపోషకులు గోళ్ళ నారాయణ, సాహితీవేత్తలు బివివి



సత్యనారాయణ, ఎస్ డి సుభాని, శత కవి సమ్మేళనం సమన్వయకర్తలు యాళ్ళ ఉమామహేశ్వరి, నందివాడ చిన్నా దేవి తదితర నిర్వాహకులు కట్టెకోలకు శాలువా కప్పి, మెమెంటో, ప్రశంసా పత్రాలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు నరసయ్యను అభినందించారు.

# డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇండ్ల యాప్ ప్రారంభం......

–రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

–సంక్రాంతి తర్వాత రైతులకు రైతు భరోసా నిధులు అందిస్తాం, –ఎన్నికల వరకే రాజకీయాలను పరిమితం చేయాలి

–నేలకొండపల్లి మండలంలో పర్యటించి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, లబ్దిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులు అందించిన మంత్రి పొంగులేటి





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
డిసెంబర్ 5న తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్ ను ప్రారంభించుకుంటున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేలకొండపల్లి మండలంలో పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులతో గువ్వలగూడెంలో 25 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, కొత్త కొత్తూరులో 20 లక్షలతో, భైరవునిపల్లిలో 25 లక్షలతో,రాయి గూడెంలో 30 లక్షలతో, మంగాపురం తండాలో 40.2 లక్షలతో నిర్మించనున్న సి.సి. రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి కొత్త కొత్తూరులో నేలకొండపల్లి మండలానికి చెందిన 28 మంది లబ్దిదారులకు సుమారు 10 లక్షల రూపాయల సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, డిసెంబర్ 3 నాటికీ ఎన్నికల ఫలితాలు వచ్చి సంవత్సరం అవుతుందని, ప్రజల ఆకాంక్షల మేరకు ఇందిరమ్మ రాజ్యం రాష్ట్రంలో ఏర్పడిందని, మీరు ఆశీర్వదించి గెలిపించినందుకు తాను మంత్రి స్థాయికి ఎదిగానని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు, తరువాత అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజలు మన వారిగానే భావించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం రైతును రాజు చేసే దిశగా అన్ని కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. సంవత్సర కాలంలో ప్రజా ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు తెలియజేసేందుకు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని అన్నారు. నవంబర్ 30న మహబూబ్ నగర్ జిల్లాలో అద్భుతంగా లక్షలాది మంది రైతుల సమక్షంలో రైతుల పండుగ కార్యక్రమం నిర్వహిం చామని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రంలో అనేక ఇబ్బ ందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తున్నామని, అందులో భాగంగా రైతుల పండగ సందర్భంగా నాల్గవ విడత సుమారు 2800 కోట్ల రైతు రుణమాఫీ సొమ్ము విడుదల చేసామని, ఇప్పటి వరకు 21 వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ మన ప్రభుత్వం ఇస్తుందని, సంక్రాంతి తర్వాత రైతులకు రైతు భరోసా నిధులు కూడా అందిస్తామని అన్నారు. డిసెంబర్ 5న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల యాప్ ను ప్రాంభించుకుంటున్నామని, డిసెంబర్ 6 నుంచి ప్రతి గ్రామానికి బృందాలు వచ్చి నిరు పేదలను మొదటి విడతలో లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి అధికంగా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతగా పేదలకు 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తున్నామని అన్నారు. రాబోయే 4 సంవత్సరాల పాటు నిరంతరాయంగా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహారావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వి. సీతారాములు, నేలకొండపల్లి తహసీల్దార్ మాణిక్య రావు, ఎంపీడీఓ. ఎర్రయ్య, ఏ.డి.ఏ. భూక్యా సరిత, ఏ.ఓ. రాధ, ప్రజాప్రతినిధులు, పంచాయతీ రాజ్ డి.ఈ. వంశీ, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగపై మాలల అనుచితి వ్యాఖ్యలు హేయం...

– దళిత, బహుజన ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కొమ్ము ప్రసాద్....



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.......**
మంద కృష్ణ మాదిగ పై మాలలు చేసిన అనుచిత వ్యాఖ్యలు హేయమైన చర్యగా దళిత బహుజన ఐక్యవేదిక నాయకుడు కొమ్ము ప్రసాద్ అన్నారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలోని పాత జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని కించపరిచే విధంగా ఆదివారం జరిగిన మాలల సింహ గర్జన మహాసభలో వక్తలు మాట్లాడటం బాధాకరం అన్నారు. సామాజిక న్యాయం అంటే ఏమిటో మాలలు వివరించాలని సవాల్ విసిరారు. నిత్యం అంబేద్కర్ వాదులమని చెప్పుకుంటున్న మాలలు తెలిపిన విధంగా రిజర్వేషన్ ఫలాలు సమానంగా పంచుకోకుండా ఎందుకు అడ్డుకుంటున్నారో తెలపాలన్నారు. రిజర్వేషన్ ఫలాలు ఒక్క కులమే అనుభవించడం సామాజిక న్యాయమా అని ప్రశ్నించారు. అంబేద్కర్ చెప్పిన విధంగా సామాజిక న్యాయం అంటే అట్టడుగునా ఉన్న కులాలకు కూడా రిజర్వేషన్ ఫలాలు అందాలనేదే ముఖ్య ఉద్దేశం అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ నిర్వహించిన సభలు, బహిరంగ సభల్లో మందకృష్ణ మాదిగ ఏనాడైనా మాలలను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని తెలియజేశారు. ఏ సభలోనైనా మాలలను మా సోదర వర్గం అనే సంబోధించారు తప్ప ఎప్పుడూ కూడా అనుచితంగా వ్యాఖ్యలు చేయలేదని గుర్తు చేశారు. అలాంటి మందకృష్ణ మాదిగ పట్ల మాలలు అత్యంత దుర్మార్గమైన భాష వాడారని దుయ్యబట్టారు. భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో అత్యున్నత మైన న్యాయ స్థానం సుప్రీంకోర్టు మరి అలాంటి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మాలలు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. వారికి రాజ్యాంగం అమలు పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని అన్నారు. అనంతరం వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఇరుగు రంగ మాట్లాడుతూ ఆదివారంజరిగిన మాలలసింహగర్జన మహాసభలో మందకృష్ణ మాదిగ పై మాలలు చేసిన వ్యాఖ్యలు బేషరతుగా వెనక్కి తీసుకోవాలని కోరారు. మందకృష్ణ మాదిగ ఒక సామాజిక శాస్త్రవేత్త అనే వివరించారు. మందకృష్ణ మాదిగ చేసిన పోరాటాల ఫలితమే నేటి ఆరోగ్య శ్రీ అని గుర్తు చేశారు. ప్రభుత్వాల మెడలు వంచి ఈ రోజు ఒంటరి మహిళలకు, వికలాంగులకు పింఛన్ సౌకర్యం కల్పించిన మహోన్నతమైన నాయకుడు మందకృష్ణ మాదిగని గుర్తు చేశారు. మందకృష్ణ మాదిగపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి తమ సత్తా చాటుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి కూసుమంచి మండలం అధ్యక్షులు టి మల్లికార్జున్, కార్యదర్శి ఎన్ గోపి, సంఘ నాయకులు జె మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొక్క జొన్న సాగుపై రైతులకు మక్కువ...

–రైతులకు సూచనలు చేస్తున్న ఏ ఒ బాలాజీ



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
ఖరీఫ్ సాగుచేసిన పత్తిని తొలగించి మొక్కజొన్న పంట సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు.పత్తిపంట ఆశించినంత దిగుబడి రాక,పుచ్చు రావటంతో దానికి ప్రత్యామ్నాయంగా యాసంగి మొక్క జొన్న సాగుపై రైతులు దృష్టి సారించారు.గత సంవత్సరంలో 13500 ఎకరాలు సాగు చేయగా ఈ ఏడాది సాగు పెరిగే అవకాశం ఉందని మండల వ్యవసాయాధికారి డి.బాలజి తెలిపారు.పెసర సాగు చేసిన వారు ముందస్తు మొక్కజొన్న వేశారని,ఇప్పటికే 10వేల ఎకరాలు సాగుచేసారని ఇంకా వేసేందుకు పత్తి సాగుచేసిన రైతులు నిడిమీదనే రోటవేటర్ వేసి ఈనెల 20 వరకు సుమారు 6వేలు ఎకరాలు సాగుచేయుటకు అవకాశం ఉందన్నారు.మండలంలో పర్యటించిన ఏఒ బాలాజీ,మిర్చి పంటలను, మొక్కజొన్న విత్తనాలు వేసే విదానాన్ని ఆయన పరిశీలించారు.మిర్చి తోటలో కత్తిర పురుగు కనిపిస్తుందని వాటి నివారణ కొరకు ఎకరాకు 8 నుండి 10 లింగకార్షక బుట్టలను ఏర్పాటు చేయాలని వాటితోపాటు వేపనూనె 500మి,,గ్రాములు పిచికారి చేయాలని సూచించారు.సింగరాయపాలెం గ్రామంలో సాగుచేస్తున్న మొక్క జొన్నపంటను పరిశీలించి రైతులకు,కూలీలకు పలు సూచనలు చేశారు. లేటుగా సాగుచేయటం వల్ల ఉష్ణోగ్రత ని తట్టుకోలేదని కంకులు చిన్నగా,గింజలు పోసుకోక దిగుబడి తక్కువ వస్తుందని ప్రతి ఒక్కరూ గమనించి ఈ నెల మూడోవారంలోపు సాగు చేసుకోవాలని తెలిపారు.

# కిషన్ రెడ్డి ఫోటోకు పాలాభిషేకం



**సత్తుపల్లి మేజర్ సూర్యా న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో జరిగే ప్రతి కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వ నిధులు కచ్చితంగా ఉంటున్నాయి అని బీజేపీ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి నంబూరి రామలింగేశ్వర రావు అన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సత్తుపల్లి నియోజకవర్గానికి ప్రత్యేక నిధుల నుంచి 20 కోట్ల నిధులు సత్తుపల్లి అభివృద్ధి కోసం కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి బిజెపి పార్టీ కార్యాలయంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మీడియా సమావేశం నిర్వహించారు. సత్తుపల్లి ఇంచార్జ్ నంబూరి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో జరిగే ప్రతి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో కేంద్రం నిధులు 80% ఉంటున్నాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను తమ నిధులుగా గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. సత్తుపల్లి ప్రాంతంలో రైల్వే ట్రాక్ నిర్మాణంలో, బుగ్గపాడు ఫుడ్ పార్క్ నిర్మాణంలో, ప్రతి గ్రామపంచాయతీలో నిర్మించిన వైకుంఠ దామాల నిర్మాణంలో సైతం కేంద్ర ప్రభుత్వం నిధులు ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు పాలకొల్లు శ్రీను, రాఘవ, శ్యామ్, నాగ స్వామి, వీరం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్యుటిఎఫ్ పెనుబల్లి నూతన కమిటీ ఎన్నిక



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
ఆదివారం జరిగిన టిఎస్యుటిఎఫ్ పెనుబల్లి మండల 11వ మహాసభలలో 2024-25 సంవత్సరానికి నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు జీవి నాగమల్లేశ్వరరావు ఎన్నికల అధికారి వివి రామారావు సమక్షంలో ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జి. వీరస్వామి, ప్రధాన కార్య దర్శిగా కే. శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా కే.రంగబాబు, పి. ప్రశాంతి , కోశాధికారిగా కే. నాగేశ్వర రావు, ఆడిటర్ గా ఎన్ హెచ్ ప్రసాద్, కార్యదర్శులుగా జి. హన్మంతు, ఎస్. పుల్లారావు, టి. మురళీ కృష్ణ, సీహెచ్ శ్రీలత, ఆర్. వీరభద్ర రావు, కుమారి ఎస్. రేణుక, ఎన్. శిరీష, ఎల్.బి వాసుదేవ్, వై. వెంకటరెడ్డి, షేక్. దావూద్ పాషా ఎన్నికైయ్యారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యం...

### -రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ
### -అప్పుల ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నాం
### -ప్రజా ప్రభుత్వం అంటే ప్రజల ఆకాంక్షల నెరవేర్చడమే
### -అద్భుతంగా ప్రదర్శించిన కళా బృందానికి ప్రత్యేక అభినందనలు







**మధిర/ఖమ్మం (సూర్య బ్యూరో):**
రాష్ట్రంలో ప్రజా ఆకాంక్షను నెరవేర్చడం కోసమే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, రాష్ట్ర ప్రజలకు తామిచ్చిన హామీలను అమలు చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నదని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా సోమవారం మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి విజయోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, పేదల సంక్షేమమే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. పేదింటి ఆడబిడ్డలను ఆదుక ోవడం కోసమే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు విద్యుత్ ఉచితంగా సరఫరా చేయడం, 500 రూపాయ లకే గ్యాస్ సిలిండర్ అందచేయడం, ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. విద్య, వైద్యానికి పెద్దపీట వేసి, అన్ని రకాల మౌళిక సదుపా యాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.విజయోత్సవ కార్యక్ర మంలో అంతడుపుల నాగరాజు కళాబృందం ప్రదర్శించిన ప్రదర్శనలు ఆహు తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చైర్మన్ కళాకారులను సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, మధిర తహసీల్దార్ రాంబాబు, మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, ఎంపిడివో వెంకటేశ్వర్లు, ఏఎస్ డబ్ల్యూఓ వెంకటేశ్వర రావు, మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ విద్యాలత, మునిసిపల్ కౌన్సిలర్లు మునుగోటి వెంకటేశ్వర రావు, సీనియర్ కళాకారులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, మండల నాయకులు సూరంశెట్టి కిషోర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

---

# దేశవ్యాప్తంగా..పీఎం ఎస్ హెచ్ఆర్ఐ పాఠశాలల లక్ష్యాలేంటి..?

### -పూర్తిస్థాయిలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారా..?
### -నాణ్యత, విద్యా విధానం వివరాలు ఏమిటి..?
### -లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
దేశవ్యాప్తంగా నెలకొల్పబడిన ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా (పీఎం ఎస్ హెచ్ఆర్ఐ) లక్ష్యాలు ఏమిటని..? ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారా..? అదన ంగా తీసుకోవలసిన చర్యలు ఏమిటని..? పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా సోమవారం అడిగారు. దీనికి కేంద్ర విద్యా, నైపుణ్యాభివృద్ధి శాఖల సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా (పీఎం ఎస్ హెచ్ఆర్ఐ) అనేది కేంద్ర ప్రాయోజిత పథకమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో బలోపేతం చేస్తున్నామని అన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ) 2020 ద్వారా అన్ని కార్యక్రమాలను ఆచరణలో పెడుతూ.. ఆదర్శ పాఠశాలలుగా కొనసాగ ుతున్నాయని తెలిపారు. సమీప పాఠశాలలను కూడా సమన్వయం చేసుకుంటాయని, పిల్లల విభిన్న నేపథ్యం, విద్యా సామర్థ్యాలు, ??బహుభాషా అవసరాలు లక్ష్యంగా నాణ్యమైన విద్యనందిస్తున్నామని చెప్పారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 12,084 పాఠశాలలు ఎంపిక చేయబడ్డాయని, 14,500 ఏర్పాటు చేయాలనేది లక్ష్యంగా ప్రకటించారు. నాణ్యత మరియు ఆవిష్కరణ ఉండేలా చూస్తున్నామని, వార్షిక పాఠశాల గ్రాంట్లు.., సంరక్షణ, మౌలిక సదుపాయాలు, మాతృభాషను ప్రోత్సహిస్తూ సాంకేతిక విద్య అందించడం,స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, మరియు డిజిటల్ లైబ్రరీలు, స్థానిక పరిశ్రమతో ఇంటర్న్‌షిప్ అవకాశాలను మెరుగుపరచడం ప్రధాన లక్ష్యాలుగా.. ముందుకు సాగుతున్నట్లు వివరించారు.సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారు.. ఆదర్శ పాఠశాలల్లో..తగినంత సిబ్బంది, సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని కేంద్ర సహాయ మంత్రి జయంత చౌదరి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి వివరించారు. ఉపాధ్యాయుల శిక్షణ అనేది డిస్ట్రిక్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ట్రెయిని%శీ%గ (DIET) మరియు స్టేట్ కౌన్సిల్స్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (SCERT) ద్వారా బలోపేతం చేయబడిందని పేర్కొన్నారు. ఈ పాఠశాలల్లో తాగునీటి సరఫరా, ఫర్నిచర్, కంప్యూటర్ రూమ్, సైన్స్ ల్యాబ్ ల్యాబ్ పరికరాలు వంటి తగిన మౌలిక సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. డిజిటల్ బోధన అమలవుతోందని తెలిపారు.తెలంగాణ, ఉభయ ఖమ్మం జిల్లాల్లో ఇలా.. దేశవ్యాప్తంగా ఈ పాఠశాలలు 12,084 ఉండగా.. తెలంగాణ రాష్ట్రంలో 794 ఉన్నాయని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి కి కేంద్ర సహాయ మంత్రి వివరించారు. ఇందులో ఖమ్మం జిల్లాలో 32 (పీఎం ఎస్ హెచ్ఆర్ఐ) స్కూళ్లు ఉన్నాయని, అటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 24 ప్రధానమంత్రి రైసింగ్ పాఠశాలలు కలవని వివరించారు.

---

## నేడు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్న మంత్రి పొంగులేటి..



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభిచన ున్నారని జీళ్ల చెరువు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. సోమవారం కూసుమంచి మంత్రి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డితో కలిసి జీళ్ళ చెరువులో ఏర్పాటు చేయనున్న ఐకెపి కొనుగోలు కేంద్ర స్థలాన్ని పరిశీలించారు. నేడు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా సందర్భంగా ఏడాది పండుగను నిర్వ హించినట్లు తెలిపారు. అనంతరం రైతు రుణమాఫీ పై, వరి ధాన్యంపై రైతులతో మంత్రి ముచ్చటిస్తారని, అక్కడే ఏర్పాటు చేసిన సభా వేదిక వద్దకు చేరుకుని రైతు సంబరాల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

**సభా స్థలాన్ని పరిశీలించిన కార్యాలయ ఇంచార్జ్**
జీళ్ళచెరువు గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని, అలాగే రైతు పండుగ, ప్రభుత్వ ఏడాది పండుగ నిర్వహిస్తున్న సభా స్థలాన్ని కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, రైతులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా చూడా లన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, యువజన విభాగం నాయకులు గోపి సింహాద్రి, సీనియర్ నాయకులు కాసాని వెంకన్న, గోపగాని వీరబాబు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఐకేపీ గ్రామదీపిక నాగమణి, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్ రైతులు బాలబోయిన సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## చలి ప్రభావం నుండి వరి నారుమళ్లను సంరక్షించుకోవాలి : ఏ ఓ



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :**
మారుతున్న వాతావరణ పరిస్థితులు దృష్ట్యా యాసంగి నారుమళ్ళను సంరక్షి ంచుకో వాలని రైతులకు కూసుమంచి మండల వ్యవసాయ అధికారిని రామ డుగు వాణి సూచించారు. సోమవారం ఆమె నాయక్ గూడెం గ్రామంలో వరి నార ుమళ్లను సందర్శించి రైతులకు తగు సలహాలు సూచనలు అంది ంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ యాసంగిలో చలి ప్రభావం వలన నారుమడులలో నారు సరిగా ఎదగకపోవడం ఆకులు పసుపు ఎరుపు రంగుకు మారడం, అక్కడక్కడ నారు చనిపోవడం వంటివి జరుగుతుంటాయనీ ,కావున రైతులు యాసంగిలో కొన్ని మెలకువలను పాటించి నారుమడిని సంరక్షించుక ోవాలనీ తెలిపారు. ముఖ్యంగా సాయంత్రం వేళలో నారుమడిలోని నీటిని తీసేసి ఉదయం వెచ్చని నీటిని పెడుతుండాలనీ, చలి తీవ్రత అధికంగా ఉన్న రోజుల్లో నారుమడి చుట్టు ఒక అడుగు ఎత్తులో వెదురు బద్దలను అమర్చి పలుచటి ప్లాస్టిక్ షీట్ ను లేదా కల్లాలపై కప్పే పట్టాలను కప్పి మరుసటి రోజు ఉదయం తీసివేయాలనీ సూచించారు. యాసంగిలో జింకు లోపం కూడా ఉండే అవకాశం ఉన్నందున జింకు సల్ఫేటు లీటర్ నీటికి రెండు గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలని, నారుమడి ఆరోగ్యంగా పెరగడానికి యూరియా వాడేటప్పుడు ఒక కిలో యూరియా కి రెండు గ్రాముల కార్బెండజిం, మాన్కొజెబ్ మందులు కలిపి పిచికారి చేయాలనీ తెలిపారు. ముఖ్యంగా కాండం తొలిచే పురుగు బారిన పడకుండా ఉండడానికి ఎకరానికి సరిపడా నారుమడికి ఒక కిలో కార్బోఫ్ యూరాన్ 3జీ విడుదలు తప్పనిసరిగా వినియోగించాలనీ , మరల నాట్లు వేసిన 15 నుండి 20 రోజుల సమయంలో ఎకరానికి 10 కేజీల చొప్పున కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను తప్పనిసరిగా వాడటం వల్ల కాండం తొలిచూపురుగును సమర్థవంతంగా నివారించవచ్చునీ తెలిపారు. ట్రై సైకిల్స్ లీటర్ నీటికి 0.6 గ్రాములను కలిపి పిచికారి చేయాలనీ సూచించారు. ఈ విధమైన సస్యరక్షణ చర్యలను పాటించడం వల్ల చలి తీవ్రత నుండి వరి నారుమడిని సంరక్షించుకోవచ్చని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కంచర్ల ప్రవీణ్ రెడ్డి , మధుసూదన్ రెడ్డి , చిత్తారి వెంకన్న, కిన్నెర భూమయ్య పాల్గొన్నారు.

## నేడు ఉమ్మడి జిల్లా అండర్ 14, 17 బాలబాలికల ఎంపికలు

### జిల్లా విద్యాశాఖాధికారులు సోమశేకరశర్మ, వెంకటేశ్వరాచారి

**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** మండలంలోని రుద్రంపూర్ సెయింట్ జోసెఫ్ హై స్కూల్‌లో ఈ నెల 3 వ తేదీన ఉదయం 09 గంటలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా పాఠశాలల అండర్ 14, 17 బాలబాలికల సాఫ్ట్ బాల్, సైక్లింగ్ ఎంపికలు నిర్వహించనున్నట్లు ఉమ్మడి జిల్లాల విద్యాశాఖాధికారులు ఈ.సోమశేఖరశర్మ, ఎం.వెంకటేశ్వరాచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలలో పాల్గొనే క్రీడాకారులు 1/1/2008 తరువాత జన్మించిన వారు 17 ఇయర్స్‌కి అర్హులని, 01/01/2011 తరువాత జన్మించిన వారు 14 ఇయర్స్‌కి అర్హులని పేర్కొన్నారు. ఈ ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్‌కార్డు జిరాక్స్, ఫోటోతో కూడిన ఎలిజిబిలిటీఫామ్, స్టడిసర్టిఫికెట్‌తో హాజరు కావలెనని తెలిపారు. ధ్రువీకరణ పత్రములు తీసుకొనిరాని వారిని ఎట్టి పరిస్థితులలోను ఎంపికలకు అనుమతించ బడరని ఉమ్మడి ఖమ్మం జిల్లా పాఠశాలల క్రీడా కార్యదర్శకులు వాసిరెడ్డి నరేష్ కుమార్, నర్సింహమూర్తిలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి వ్యాయామ ఉపాధ్యాయులు, వ్యాయామ దర్శకులు అందరు కూడా ఈ నియమ నిబంధనలు పాటిస్తూ క్రీడాకారులు సకాలంలో హాజరు అయ్యేలా చూడాలని కోరారు. మరిన్ని వివరాలకు నవీన్‌కుమార్ 9493466866 (సాఫ్ట్‌బాల్), వివిజి.కృష్ణ (సైక్లింగ్) 9398307367, వి.నరేష్‌కుమార్ 9951274678 లకు సంప్రదించవచ్చునన్నారు.

## క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి




**గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) –** క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న విద్యార్థులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చదువు పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే మొదటి మెట్టు చదివే అని అన్నారు. ప్రణాళిక బద్ధంగా క్రమశిక్షణతో కూడిన చదువు ఉన్నత విలువలను నేర్పుతుందని అనుకున్న గమ్యాలను సునాయాసంగా చేరుకోవచ్చని సూచించారు. విద్యార్థులు మనోధైర్యాన్ని కోల్పోవద్దని నైతిక విలువలను పాటిస్తూ ఉన్నత విద్యను అభ్యసించి తాము అనుకున్న గమ్యాలను చేరుకొని తమ తల్లిదండ్రులకు, గురువులకు, ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బాలరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అడపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వృద్దులకు దుప్పట్లు పంపిణీ



**ములకలపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** ప్రజా విజయోత్సవాలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగో విడత రుణమాఫీ చేసిన సందర్భంగా జగన్నాథపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మంత్రి తుమ్మల అనుచరులు రైతు, అడపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలోని 125 మంది వృద్దులు, పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు బాగుంటేనే రాజ్యం శుభిక్షంగా ఉంటుందనే నినాదంతో రాష్ట్రంలో రైతుల శ్రేయస్సు కోసం రైతుల కు రూ 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, పండించిన ధ్యానం కు రైతులకు క్వింటాకు రూ 500 లు బోనస్ వంటి ఎన్నో పథకాలతో రాష్ట్రంలో రైతులను రాజులను చేస్తుందన్నారు. ప్రభుత్వ పాలన 11 నెలలు పూర్తి చేసుకొని, ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా పేదలకు వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కారం సుదీర్, వాడే శేషగిరి, గ్రామస్తులు కుంజా వెంకటేశ్వర్లు, కుంజా రాంబాబు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో ఘనంగా భగవద్గీత జిల్లా స్థాయి కంఠస్థ పోటీలు





**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) –** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భగవద్గీత జిల్లా స్థాయి కంఠస్థ పోటీలు ఆ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో గత నెలలో కొత్తగూడెం, పాల్వంచ, బూర్గంపాడు, మణుగూరు, ములకలపల్లి, ఇల్లందు ప్రఖండలలో నిర్వహించిన ప్రఖండ స్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన విజేతలు పాల్గొనగా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఉపాధ్యాయులు, ఆచార్యులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి ముఖ్యఅథిదిగా పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర మందిర అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ వోరుగంటి సురేష్‌కుమార్, విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, విభాగ్ మాతృశక్తి సంయోజక రేగడి విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శి గంగాధరి సీత, రేగళ్ల అనిల్,కళ్యాణ్ రామ స్వరూప్, జిల్లా సహ కార్యదర్శి కీర్తి ప్రసాద్, జిల్లా సంఘటన కార్యదర్శి చిట్టెంశెట్టి లక్ష్మయ్య, జిల్లా ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ వింజమూరి మురళీకృష్ణమాచార్యులు, జిల్లా సామాజిక సమరసతా ప్రముఖ్ గొడ్ల రాజయ్య, జిల్లా కోశాధికారి ఎంవికెవి.శర్మ, జిల్లా సేవా ప్రముఖ్ ఉమాశంకర రాజు, కొత్తగూడెం నగర అధ్యక్షులు వందనపు శ్రీధర్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బజరంగ్దళ్ సంయోజక్ మెరుగు చింటేశ్వర్, బజరంగ్దళ్ జిల్లా సహ సంయోజక్ కూసన సాగర్, బజరంగ్దళ్ జిల్లా సాప్తాహిక్ ప్రముఖ్ మధుసూదనచారీ, జిల్లా కార్యాలయ ప్రముఖ్ గోపిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కొత్తగూడెం నగర బజరంగ్దళ్ సంయోజక్ కిరణ్, కొత్తగూడెం నగర సహ కార్యదర్శి నాగుల రవికుమార్, ఇల్లందు ప్రఖండ అధ్యక్షులు వేముల రాజేశ్వరరావు, ఇల్లందు ప్రఖండ ఉపాధ్యక్షులు డికె శ్రీనివాస్, మణుగూరు ప్రఖండ ఉపాధ్యక్షులు సత్యం, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) కొత్తగూడెం డివిజన్ నాయకులుత

### జాయింట్ కలెక్టర్‌కీ వినతి పత్రం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న కొత్తగూడెం నియోజకవర్గం లో ప్రజల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ కి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కొత్తగూడెం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినత పత్రాన్ని అందజేశారు. ప్రధానంగా ప్రజలకు అవసరమైన ఇండ్ల నిర్మాణం, త్రాగునీరు సౌకర్యం, మరుగుదొడ్లు, రహదారులు నిర్మించడంలో ప్రభుత్వ పెద్దలు విఫలమయ్యారని, ప్రధాన రహదారుల వెంట ప్రయాణికుల సౌకర్యార్థం బస్‌షెల్టర్ నిర్మించడంలో కూడా విఫలం చెందాంతని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు మహాలక్ష్మి పథకంతో బస్సులలో ఉచిత ప్రయాణం చేయుటకు అవకాశం కల్పించారని, ఉచిత ప్రయాణం మొదలైన దగ్గర్నుంచి మహిళా ప్రయాణికులు బస్సుల కోసం వేచి ఉండేందుకు ప్రధాన రహదారులు వెంట బస్ షెల్టర్లు లేకపోవడంతో ఎండకు ఎండి, వానకు తడిసి తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం పట్టణంలో ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు లేకపోవడంతో అరాచక శక్తులు పెరిగి దొంగతనాలు జరుగుతున్నవని, రహదారుల వెంట ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడి ఇబ్బంది పడుతున్న వారు ఉన్నారని, ప్రమాదం చేసిన వ్యక్తులు తప్పించుకొని తిరుగుతున్నారని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కొత్తగూడెం కేంద్రంలో వారాంతపు సంతను విజయవాడ ప్రధాన రహదారి పక్కన నిర్వహిస్తున్నారని, దీంతో రోడ్డుపైన ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉన్నదని, కావున సంతకు సొంత స్థలం కేటాయించి ప్రమాదాలు జరగకుండా నివారించాలని, కొత్తగూడెం నియోజవర్గంలో ప్రజలకు తాగునీరు అందించే కిన్నెరసాని నీళ్లను రోజువారి అందించాలని, లీకేజీలు జరిగినప్పుడు తక్షణమే మరమ్మత్తులు చేయించాలని నాయకుల కోరారు. ప్రధాన రహదారుల వెంట ఖమ్మం రోడ్ లో పోస్ట్ ఆఫీస్, హౌసింగ్ బోర్డ్, సుజాతనగర్ కేంద్రాలలో, భద్రాచలం రహదారి వెంట పాలకేంద్రం, మైలారం క్రాస్ రోడ్డు కేంద్రాలలో, ఇల్లందు రహదారి వెంట అనిశెట్టి పల్లి, సీతారాంపురం స్టేజీలలో, విజయవాడ రహదారి వెంట ఐటిఐ, రుద్రంపూర్ కేంద్రాలలో బస్సు షెల్టర్ తో పాటు మరుగుదొడ్లను నిర్మించాలని కొత్తగూడెం మున్సిపాలిటీలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, పోస్ట్ ఆఫీస్ కేంద్రంలో (బాబుక్యాంప్) మినీ కూరగాయల మార్కెట్ను నిర్మించాలని, అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు ఇళ్లస్థలాలు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరుతూ వినత పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా డివిజన్ నాయకులు ఏదులాపురం గోపాలరావు, బానోత్ ధర్మ, కల్లూరి కిషోర్, పెద్దబోయిన సతీష్, రాజశేఖర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్నదానం..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జునస్వామి ఆలయంలో సోమవారం అన్నదాన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, మహాన్యాస రుద్రాభిషేకాలు, నాగ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక మాసం ముగించుకొని మాఘ మాస పాడ్యమి పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలోని కోనేటిలో మహిళలు ద్వీపాలను వెలిగించి వదిలారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని సీతారామ ప్రాజెక్టు హెచ్ఎస్ కంపెనీ అధికారులు మత్తెన కేశవరావు, అబ్బుగూడెం సేల్స్మెన్ ధారావత్ రాజేష్ దంపతులు ఏర్పాటు చేసి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు .ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ



ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ప్రతి సోమవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు 9959108107 ను సంప్రదించి ముందుగా పేరు నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

# చెత్త అన్నారు.... సత్తా ఏమిటో చూపిస్తాం

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–** చర్ల మండల కేంద్రంలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పై ఎమ్మెల్సీ తాత మధు చేసిన విమర్శలపై చర్ల మండల కాంగ్రెస్ నాయకత్వం ఘాటుగా స్పందించింది. ఈ విషయమై సోమవారం చర్ల మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, పోలిన లంకరాజు లు మాట్లాడుతూ ఎమ్మెల్యే వెంకట్రావును విమర్శించేముందు రేగా కాంతారావు తానేంటో చూసుకోవాలని ఏ పార్టీలో గెలిచి ఏ పార్టీలో కొనసాగుతున్నాడో ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కోసమే డాక్టర్ తెల్లం వెంకట్రావు పార్టీ మారారని రేగ కాంతారావు లాగా ప్యాకేజీల కోసం కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేయలేదని అన్నారు. ప్యాకేజీల కోసం పార్టీ మారిన రేగా ఇప్పుడు భద్రాచలం ఎమ్మెల్యేని, కాంగ్రెస్ నాయకులను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే గెలుపుకు అహర్నిశలు కష్టపడి పార్టీలో సరైన ప్రాధాన్యత లేక బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లోకి చేరిన నాయకులను చెత్త అని సంబోధించడం తాతా మధు స్థాయికి తగదని హితవు పలికారు. వారు చెత్త అని సంబోధించిన నాయకుల సత్తా ఏమిటో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కనబడుతుందని అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని తమకున్న ప్రజాదరణను నిరూపిస్తామని సవాలు చేశారు. బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని తిరోగమనంలోకి తీసుకువెళ్లిందని, ఇప్పుడు ఆ పార్టీ నాయకులు సంవత్సరం కూడా గడవకముందే కాంగ్రెస్ పాలనలో వంకలు



వెతకడం సబబు కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాపాలన కొనసాగిస్తున్నదని, ఇది మింగుడు పడని గులాబీ నేతలు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగించి కెసిఆర్ కుటుంబ సభ్యులు కోట్లకు పడగలెత్తారు కానీ ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. కాంగ్రెస్ కుటుంబంలో నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తున్నామని ఎటువంటి వర్గ పోరు లేదన్నారు. పార్టీలో వర్గాలు ఉన్నట్లుగా బిఆర్ఎస్ నాయకులే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తెల్లం వెంకటరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, పొదెం వీరయ్య లపై అవాకులు చెవాకులు పేలితే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇర్ప వసంత్, తాటి రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ లు సిరిపురపు శివ లక్ష్మీనారాయణ, గోసుల మురళి, మాజీ ఎంపిటిసి ఆలెం ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ బాలికల విద్యాలయంలో రెండు గెస్ట్ టీచర్ పోస్టులు ఖాళీ

## అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోండి-పద్మజ




**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) –** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, జూనియర్ కళాశాలలో అధ్యాపక విభాగంలో రెండు గెస్ట్ టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని స్పెషల్ ఆఫీసర్ పద్మజ పేర్కొన్నారు. అర్హత కలిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన మహిళా అభ్యర్థులు సిఆర్ టి ఇంగ్లీష్ పోస్టుకు డిగ్రీ, బీఈడీ చేసిన వారు, పీజీ సీఆర్టీ జువాలజీ పోస్టుకు పీజీ, బీఈడీ చదివిన అభ్యర్థులు అర్హులు. ఈ నెల 5వ తేదీ సాయంత్రం 4గంటలలోగా వారి బయోడేటా పత్రం, ఆధార్ జిరాక్స్ పత్రాలతో కస్తూర్బా విద్యాలయంలో సంప్రదించాలని వారికి డెమో నిర్వహించి, మెరిట్ ఆధారంగా సెలెక్ట్ సెలెక్ట్ చేయడం జరుగుతుందని కస్తూర్బా విద్యాలయ ప్రత్యేక అధికారి పద్మజ తెలిపారు. గమనిక సెలెక్ట్ అయిన టీచర్స్ ఈ విద్యా సంవత్సరం మార్చి, ఏప్రిల్ వరకు మాత్రమే బోధన నిర్వహించాల్సి ఉంటుంది.

# వ్యాసరచన పోటీల్లో ద్వితీయ బహుమతి పొందిన వార్దేయ

## జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి



**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) –** జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థి చొప్పకట్ల హరీంద్రనాథ వార్దేయ జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో ద్వితీయ బహుమతి గెలుపొందాడు. సోమవారం ఆనందఖని జిల్లా విద్యాశిక్షణ కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పునరుత్పాదక ఇంధన వనరులు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లా స్థాయి వ్యాసరచనలో వార్దేయ ద్వితీయ బహుమతిని గెలుపొంది, రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలకు అర్హతను సాధించాడు. ఈ సందర్భంగా జూలూరుపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య, ఉపాధ్యాయులు ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థి వార్దేయకు అభినందనలు తెలిపి రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించాలని ఆకాంక్షించారు.

# స్ట్రక్చర్‌సమావేశ నిర్ణయాలు ఐఎన్‌టియుసి అమలు చేస్తుంది

## కార్మికుల పక్షాన పోరాడి సాధించేది ఐఎన్‌టియుసినే..

## ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** సింగరేణి యాజమాన్యం నిర్వహించిన స్ట్రక్చర్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఐఎన్‌టియుసి మాత్రమే అమలు చేస్తుందని కొంతమంది కావాలని ఏమి అమలు కావడం లేదని చెప్పడం వింతగా ఉందని ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ పేర్కొన్నారు. సోమవారం కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో గల ఐ.ఎన్.టి.యు.సి ఆఫీస్‌లో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ సూచన మేరకు ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మొన్న జరిగినటువంటి స్ట్రక్చర్ మీటింగ్లో ఏఐయుటిసి నాయకత్వం కార్మికుల పక్షాన ఒక్క సమస్యను కూడా సాధించలేకపోయింది. ఐఎన్ టియుసి యూనియన్ సంబంధించి మన సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి కార్మిక హక్కులు సాధించడానికి, విశేషమైన కృషి చేస్తున్నారని తెలపడం జరిగింది. కార్మికులకు ఏ సమస్య వచ్చినా ఐఎన్టీయూసీ నాయకత్వం ముందుంటుందని, పిట్, బ్రాంచ్ సెంట్రల్ కమిటీలు చొరవతో పని చేస్తూ కార్మికులకు



అందుబాటులో ఉంటున్నందుకు అభినందన తెలియజేస్తూనే, రాబోకాలంలో కూడా ఇదే ఉత్సాహాన్ని కనపరచాలని, కాంగ్రెస్ పార్టీని ఐఎన్టిసిని ప్రగతి పదంలోఉంచడానికి కృషి చేస్తామనితెలపడం జరిగిందిఈ కార్యక్రమంలో సెంట్రల్ మెంబర్ నాయకులు బూటిక రాజేశ్వరరావు, జిదుల రాజేశ్వరరావు, సకినాల సమ్మయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, బ్రాంచ్ ట్రెజరర్ భీముడు, బ్రాంచ్ కార్యదర్శి సైమన్, ఏం.అశోక్, బాలు, పోచం శ్రీను విప్లవ రెడ్డి, కాసర్ల సమ్మయ్య, మురళి,వెంకటస్వామి, హిట్ సెక్రటరీలు చిలక రాజయ్య, గోపికుమార్, సిహెచ్. కుమార్ స్వామి, నటరాజ్, శంకర్ బాబు, సత్తార్ భాష, భరత్, నాగమోహన్, భాను కమల్, నాగేశ్వరరావు, రమాకాంత్, శ్రీనివాస్, అర్జున్, అఫ్జల్, దేవేందర్, రాయమల్లు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు, పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

## నిమ్మల రాంబాబు

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** ప్రభుత్వ పాలకులు స్పందించి అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు అన్నారు.మండలంలో ఆదివారం కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ మాట్లాడుతూ చిన్న ,సన్న కారు పేద రైతులు ఆరుగాలం కష్టపడి, అధిక పెట్టుబడులు పెట్టి పండించిన ధాన్యం చేతికి వచ్చే సమయంలో ప్రకృతి విపత్తుల కారణంగా పాడైపోతున్నాయని, ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయకపోవడం వల్ల దళారులకు తక్కువ ధరకు అమ్మి నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం రూ 2300 ధర కేటాయిస్తే, దళారీ వ్యాపారులు రూ 1700ల చొప్పున కొనుగోలు చేస్తున్నారన్నారు. పంట నష్టపోయి అప్పుల పాలై ఇబ్బందులకు గురవుతున్న రైతులను ఆదుకుంటామని చెప్పే పాలకులు ప్రకటనలకే పరిమితం అవుతున్నారు తప్ప అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయి, ధాన్యం తడిసి పాడైపోయిన రైతులను ఆదుకోవడంలో విఫలమైనారని అన్నారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ ధాన్యం గోడౌన్లను ఏర్పాటు చేయాలని దళారి వ్యాపారులను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు కంటే గోవర్ధన్, నెల్లెల రమణయ్య, విశ్వనాథం,కంటే ఖాజా, కంటే తమ్మయ్య, కంటే వీరేష్ ,వీర కృష్ణ, నాగరాజు, నరసయ్య, శ్రీను,కొలిపాక సూరిబాబు, నెల్లెల సాంబయ్య, వెంపటి రామయ్య పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల కృషితో రూ 20 వేలకు చేరిన పామాయిల్

**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్) –** వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర కృషితో పామాయిల్ టన్ను రూ 20వేలకు పైగా వచ్చిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం నాచారం సొసైటీ చైర్మన్ ఏ రాఘవరావు నివాసంలో జరిగిన సమావేశంలో పామాయిల్ కమిటీ సభ్యుడు, పామాయిల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలుమార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి పామాయిల్ రైతుల సమస్యలు తీసుకెళ్లడంతో రైతుల ఎదుర్కొంటున్న ఇబ్బందులు నష్టాలను వివరించారన్నారు. దీంతో స్పందించిన కేంద్ర ప్రభుత్వం చమురు దిగుమతులపై దిగుమతి సుంకం పెంచడంతోపాటు ఆయిల్ రికవరీ రేట్ కూడా పెరగటంతో పామాయిల్ గెలల ధర రూ 20వేలు చేరిందని దీని కృషిచేసిన మంత్రి తుమ్మలకు ఆయిల్ పెట్టే అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం రూ 2లక్షలు రుణాలను పూర్తిస్థాయిలో చేయటంతో పాటు రైతుల పండించిన సన్నధాన్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ 500 ల బోనస్ ఇవ్వటాన్ని ప్రభుత్వాన్ని అందు కృషి చేసిన



మంత్రి తుమ్మల కి అభినందనలు తెలిపారు. రైతు బిడ్డగా రైతు సమస్యలు తెలిసిన తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యులు చేపట్టడంతో రైతులకు మంచి జరుగుతుందన్నారు. పామాయిల్ కు ఎం ఎస్ పి వచ్చే విధంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కృషి చేస్తున్నారన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో దమ్మపేట సొసైటీ చైర్మన్ ఎల్లి రాఘవరావు, కొయ్యల అచ్యుతరావు, కె వి సత్యనారాయణ, కాసాని నాగ ప్రసాద్, ఎర్ర వసంతరావు , మన్యం అప్పారావు, గుడపాటి వెంకట్రావు, తదితరులు ఉన్నారు.

# సీఎం కప్ టోర్నీకి ఎంపికైన కరకగూడెం యువకుడు

## సీఎం కప్ టోర్నీకి యువకుడు ఎంపిక



**కరకగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) –** పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం కప్ టోర్నీ స్టేట్ కి మండలానికి చెందిన గొగ్గలి లక్ష్మీ ప్రణయ్ సెలెక్ట్ అయ్యాడు. కోచ్ నితీష్ అండదండలతో ట్రయల్లో విభాగాల్లో టోటల్ స్కోర్స్ 535, వెయిట్ లేపి స్టేట్లో ఆడడానికి అవకాశం వచ్చినందున సంతోషాన్ని వ్యక్తం చేసాడు. గొగ్గలి లక్ష్మీ ప్రణయ్‌హైదరాబాద్ తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. సిల్వర్ మెడల్ సాధించి రానున్న స్టేట్ మీట్లో ఎంపికయ్యారు. ఈ నెలలో 30 తారీఖున సీఎం కప్ టోర్నమెంట్లో విజయం సాధించాలని తల్లిదండ్రులు గొగ్గలి రవి– పద్మ ప్రతినిధులు నాయకులు విద్యార్థులు అభినందించారు.

# అవినీతి వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలి



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–** చర్ల మండలం లక్ష్మీ కాలనీలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అనర్హులకు కట్టబెట్టడంపై సమగ్ర విచారణ జరపాలని సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని బిఎస్ రామయ్య భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఇచ్చిన ఇళ్లను కొంతమంది ప్రజా ప్రతినిధులు దళారుల అవతారమెత్తి అమ్ముకోవడం సరైన విధానం కాదని దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని అన్నారు. ఇండ్ల అమ్మకాలకు అనుమతులు ఎవరు ఇచ్చారో, కరెంటు మీటర్లు ఏ ప్రాతిపదికన కేటాయించారో తెలపాలన్నారు. ఈ విషయమై గతంలోనే చర్ల తహసిల్దార్ కు సిపిఎం పార్టీ తరఫున ఫిర్యాదు చేశామని అయినప్పటికీ స్పందనలేదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు వ్యవహారంపై దృష్టి సారించి పేద ప్రజలకు దక్కవలసిన ఇళ్లను అమ్ముకున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అర్హులైన పేదలకు ఇండ్లను పంపిణీ చేయాలని అన్నారు. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, ఆర్డీవో ఆధ్వర్యంలో విచారణ జరిపి నిజాలను నిగ్గు తేల్చాలని లేనిపక్షంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కారం నరేష్, బందెల చంటి, పామర్ బాలాజీ, పొడుపుగంటి సమ్మక్క, దొడ్డి హరినాగ వర్మ, బి నవీన్ షారోన్, వరదల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# మైత్రి ట్రాన్స్ క్లినిక్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం





**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** సమాన గౌరవం, సమగ్ర వైద్యం లక్ష్యం తో రాష్ట్రం లో తొలిసారిగా ట్రాన్స్ జెండర్ల కొరకు ఏర్పాటు చేసిన మైత్రీ ట్రాన్స్ క్లినిక్స్ ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సోమవారం వర్చ్యువల్ గా ప్రారంభించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ముఖ్య అతిథి గా హాజరై మైత్రి ట్రాన్స్ క్లినిక్ ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లు సొసైటీలో వృద్ధి చెందాలని, ట్రాన్స్ జెండర్లకి వర్క్ షాప్ పెట్టి వారు ఉద్యోగాలలో స్థిర పడేలా, స్వయం ఉపాధి పథకం ద్వారా స్వయం ఉపాధి పొందేలా చర్యలు తీసుకుంటామని, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేస్తానన్నారు. జిల్లాలో మొత్తం 126 మంది ట్రాన్స్ జెండర్ వ్యక్తులు ఉన్నారని, వారికీ కొత్తగూడెం ఏరియా హాస్పటల్‌లో ఓపి బ్లాక్‌లో రూమ్ నెంబర్ 9లో ప్రతి గురువారం ట్రాన్స్ జెండర్లకు వైద్య సేవలు అందించేందుకు వైద్య నిపుణులు డా. బాలాజీ– చర్మ వ్యాధి నిపుణులు, డా.ప్రశాంత్– సైకియాట్రిస్ట్, డా.మోహన్ కృష్ణ రెడ్డి జనరల్ మెడిసిన్ ని నియమించారు. కమ్యూనిటీ ఛాంపియన్స్ గా లాలస, అపూర్వ, కౌన్సిలర్ గా సఖి కౌన్సిలర్ ని నియమించామని తెలిపారు. ట్రాన్స్ జెండర్ వ్యక్తులకు ఆరోగ్య సదుపాయాలను కల్పించడం, అనారోగ్య సమస్యలు, సంక్రమించే వ్యాధులపై సూచనలు అందించడం, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సంఘాలకు ఆరోగ్య సమస్యలపై పూర్తి అవగాహన కల్పించుట, కౌన్సెలింగ్ సేవలు ఈ క్లినిక్ ముఖ్య ఉద్దేశ్యం అని, ట్రాన్స్ జెండర్ వ్యక్తులు ఏదైనా సమాచారం, అవసరాల కొరకు 155326 హెల్ప్ లైన్ నెంబర్ నీ వినియోగించుకోవాలని తెలిపారు.ట్రాన్స్ జెండర్ సర్టిఫికెట్లు .ఐ.డి.కార్డ్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, డి.ఎం.హెచ్.ఓ.భాస్కర్, కొత్తగూడెం ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ రాధా మోహన్, కౌన్సిలర్ రుక్మాంగాధర్ బండారి, సీడీపీఓ లు విజయ కుమారి , నవ్య శ్రీ , సఖి అడ్మిన్ శుభశ్రీ , మిషన్ శక్తీ కోఆర్డినేటర్ సంతోషి రూప, వైద్యులు,సెక్యూర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, ట్రాన్స్ జెండర్ నాయకులు ఈశ్వరమ్మ, జానకమ్మ, షాహిన్, నవ్య, లాలస, అపూర్వ, జిల్లాలోని ట్రాన్స్ జెండర్స్ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదు ఆదివాసి సంఘాలు



## మీడియా అంటే మాకు ఎంతో గౌరవం..

## జాతీయా ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం మండల అధ్యక్షులు శ్రీను

**పినపాక సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం రెవెన్యూ అధికారులపై తప్పుడు ప్రచారాలు చేసిన మీడియా ప్రతినిధి ప్రవర్తన మార్చుకోవాలని జాతీయా ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం మండల అధ్యక్షులు కొమరం శ్రీను అన్నారు. సోమవారం శ్రీను మాట్లాడుతూ న్యాయపరంగా పనిచేసే అధికారులపై తప్పుడు ప్రచారం చేసిన మీడియా ప్రతినిధి పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం అధికారులపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని, ఏదైనా వార్త రాసే ముందు ఆ అధికారుల వివరణ, నిజా నిజాలు తెలుసుకొని పూర్తి ఆధారాలతో రాసే ప్రయత్నం చేయాలన్నారు.ఏజెన్సీ ప్రాంతమైన పినపాక మండలం ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘన చేస్తూ తప్పుడు ప్రచారాలు చేయటం వలన మండల అభివృద్ధి కుంటుపడుతుందని, మండలానికి అధికారులు రావాలంటే సంకోచిస్తున్నారన్నారు. వచ్చిన అధికారులతో మండల అభివృద్ధికి అధికారులు, మీడియా అందరూ కూడా ఏజెన్సీ చట్టాలను గౌరవిస్తూ చట్టపరమైన అభివృద్ధి పాటుపడాలని, లేనియెడల తప్పుడు ప్రచారాలు చేసే వారిపై అట్రాసిటీ కేసులు తప్పవని హెచ్చరించారు. న్యాయపరంగా పనిచేసే అధికారులకు ఆదివాసి సంఘాల సంపూర్ణ మద్దతు ఎల్లవేళలా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన మండల అధ్యక్షులు సోలం వినయ్, తుడుం దెబ్బ జిల్లా నాయకులు కొమరం వెంకటేశ్వర్లు ,మండల ప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య, సంఘ సభ్యులు తోలం కృష్ణ, ఎల్లబోయిన జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికవర్గానికి ఎర్రజెండానే అండ

## ఏఐటీయూసీనే శ్రామిక జీవులకు భరోసా

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

## పార్టీ సభ్యత్వం అందించిన హమాలీ ముఠా సభ్యులు



**కొత్తగూడెం, టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** నాడు, నేడు కార్మికవర్గానికి ఎర్ర జెండానే అండగా ఉంటుందని, భవిష్యత్తులోనూ అండగా ఉండబోతోందని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పెద్ద బజార్ హమాలీ కార్మికుల సిపిఐ 2025 సభ్యత్వ పునరుద్ధరణ రుసుమును సోమవారం పెద్దబజారులో జరిగిన సమావేశం సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకు సందర్భంగా అయన మాట్లాడుతూ రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు తమ సమస్యల పరిస్కారంకోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. చాలీచాలని వేతనాలతో బ్రతుకు సాగిస్తున్న హమాలీ కార్మికులు పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, భావన నిర్మాణ కార్మికుల తరహాలో సమగ్ర సంక్షేమ చట్టం రూపొందించాలని అసంఘటిత కార్మికులు ఆందోళనలు నిర్వహిస్తుంటే కేంద్రం పెడచెవిన పెడుతోందని విమర్శించారు. హమాలీ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించే పోరాట కార్యక్రమాల్లో భాగస్వాములై సమగ్ర సంక్షేమ చట్టం, చట్టబద్ధ హక్కులు సాదించుకువలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం నాయకులు పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, తరాల రాజు, నీలం మొగిలి, జగదీష్, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయండి -గోపాల్ రెడ్డి

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన విజయోత్సవాల్లో భాగంగా జూలూరుపాడు మండలానికి విచ్చేస్తున్న రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు లేళ్ల గోపాల్ రెడ్డి మండల ప్రజలను కోరారు. విస్తృత పర్యటనలో మంత్రి మండల పరిధిలోని గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం చేపట్టిన నిర్మణాలకు ప్రారంభోత్సవాలు చేస్తారని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ఏడాది విజయోత్సవాల్లో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని గోపాల్ రెడ్డి కోరారు.

